


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 80, పేజీలు - 08

శుక్రవారం, జులై 19, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనం

## - రుణమాఫీని లాంఛనంగా ప్రారంభించిన సీఎం

- ఫేస్ 1లో రూ.6 వేల కోట్లకు పైగా జమ
- బటన్ నొక్కి రుణమాఫీ డబ్బు విడుదల చేసిన సీఎం
- రైతు చేసిన విజ్ఞప్తి మేరకు రేవంత్ రెడ్డి కీలక ప్రకటన



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వరంగల్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలబెట్టుకుంది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ గడువుకు ముందే, గురువారం సచివాలయం వేదికగా రైతు రుణమాఫీ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రైతులతో కాసేపు మాట్లాడిన తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుతో కలిసి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేశారు. కాగా తొలివిడతగా లక్ష లోపు రైతు రుణాల మాఫీని ప్రారంభించారు. దీంతో మొత్తం 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 కోట్ల నగదును బ్యాంకులు జమ చేశాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రుణమాఫీ అమలు 6లో

### నీట్ ఫలితాల

# విడుదలకు లైన్ క్లియర్

## - సుప్రీంకోర్టు ఆదేశాలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశవ్యాప్తంగా ఈ ఏడాది వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్ష నీట్ ఫలితాల విడుదలపై సస్పెన్స్ తొలగిపోయింది. పలు చోట్ల పేపర్ లీక్ ఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో రీటెస్ట్, ఫలితాల విడుదల డైలమాలో పడింది. ఈ నేపథ్యంలో దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు గురువారం కీలక నిర్ణయం తీసుకుంది. రీటెస్ట్ డిమాండ్లను తోసిపుచ్చుతూ ఫలితాల విడుదలపై జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ)కు కీలక ఆదేశాలు జారీ చేసింది. నీట్ పరీక్షపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు సీజే డీవై చంద్రచూడ్, జస్టిస్ 6లో

# రేవంత్.. పారిపోయే చరిత్ర నీది

## - రాజీనామాపై హరీశ్ రావు స్ట్రాంగ్ కౌంటర్



**హైదరాబాద్** (ప్రశ్న న్యూస్): రుణమాఫీ చేస్తే తన పదవికి రాజీనామా చేస్తామన్నోళ్లు.. ఇప్పుడు ఆ పని చేయమంటే పారిపోతారని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు. ఈ మేరకు గురువారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. 'సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ సమయంలో పదవికి రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయింది తమరు. కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించి, వెన్నుచూపి 6లో

# 23 నుంచి తెలంగాణ అసెంబ్లీ


- సంక్షేమానికి రూ.వేల కోట్లు
- బీఆర్ఎస్ బలం ఎంత.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖాయమైంది. ఈ నెల 23వ తేదీన అసెంబ్లీ సమావేశం కానుంది. ఉదయం 11 గంటలకు సభ ఆరంభమౌతుంది. ఈ మేరకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ నోటిఫికేషన్ జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో 6లో

# లా అండ్ ఆర్డర్‌పై అసెంబ్లీలోనే శ్వేతపత్రం

## - చంద్రబాబు కీలక నిర్ణయం




అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ పాలనలో శాంతిభద్రతల పరిస్థితిపై శ్వేతపత్రాన్ని అసెంబ్లీలోనే విడుదల చేయాలని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. గురువారం శ్వేతపత్రాన్ని విడుదల చేయాలనుకున్నారు కానీ వాయిదా వేశారు. నేరుగా అసెంబ్లీలోనే ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఆర్థిక, ఎక్సైజ్‌శాఖలపై శ్వేతపత్రాలు కూడా అసెంబ్లీలోనే పెట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 22వ తేదీ నుంచి ఏపీలో అసెంబ్లీ సమవేశాలు జరగనున్నాయి. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో శాంతిభద్రతల పరంగా రాష్ట్రంలో వ్యవహరించిన తీరు, అక్రమ కేసులు, నిర్బంధకాండ, ప్రతిపక్షాల అణచివేత, పౌరులపై నమోదైన కేసులు వంటి వాటిపై శ్వేతపత్రం ద్వారా వివరాలు వెల్లడించాలనుకున్నారు. దాడులు చేసిన వారిని వదిలి పెట్టడం బాధితులపైనే కేసులు పెట్టడం వంటి వాటిని వెల్లడించాలనుకున్నారు. సోషల్ మీడియా కేసుల ద్వారా భావప్రకటనా స్వేచ్ఛను అడ్డుకునేలా గత పాలకులు వ్యవహరించిన తీరును శ్వేతపత్రంలో వెల్లడించేందుకు రెడీ అయ్యారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే సాధారణ పౌరుల పైనా కేసులు నమోదు చేసిన వ్యవహారం, దళితుల లపై దాడులు, హత్య కేసులు తదితర అంశాలనూ ప్రస్తావించేలా నివేదిక రూపొందించారు. అమరావతి రైతుల ఉద్యమాన్ని అణచివేసేలా అప్పట్లో వైకాపా ప్రభుత్వం వ్యవహరించిన తీరు, డాక్టర్ సుధాకర్, దళితుడైన డ్రైవర్ సుబ్రమణ్యం, కోడి కత్తి కేసు వ్యవహారంలో గత ప్రభుత్వం వైఖరి ని ప్రజల ముందు పెట్టాలనుకుంటున్నారు. వివేకా హత్యకేసులో కేంద్ర దర్యాప్తు సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవటం వంటి అంశాలను శ్వేతపత్రంలో ప్రస్తావించనున్నారు. ఐదేళ్లుగా హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్లు పెద్ద ఎత్తున నమోదైన 6లో

# యూపీలో పట్టాలు తప్పిన చండీగఢ్-డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ రైలు

- దేశంలో మరో ఘోర రైలు ప్రమాదం
- రైలు పట్టాలు తప్పడంతో బోల్తా పడిన 4 ఏసీ బోగీలు
- ఘటనలో పక్కకు ఒరిగిన 12 బోగీలు



**లక్నో (ప్రశ్న న్యూస్)** దేశంలో మరో ఘోర రైలు ప్రమాదం చోటు చేసుకుంది. చండీగఢ్ – దిబ్రూగడ్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన ఈ ఘటనలో చండీగఢ్ – దిబ్రూగడ్ ఎక్స్‌ప్రెస్ రైలులోని 4 ఏసీ బోగీలు పట్టాలపైనే బోల్తా పడ్డాయి. మరో 12 బోగీలు పక్కకు ఒరిగాయి. సమాచారం అందుకున్న అధికారులు.. ఘటనా స్థలానికి సహాయక బృందాలను తరలించాయి. రైలు పట్టాలు తప్పి బోల్తా పడిన ఘటనలో 60 మందికి పైగా ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని గోండా జిల్లాలో జరిగిన ఈ రైలు ప్రమాదం మరోసారి తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తోంది. గోండా, జిలాహి స్టేషన్ల మధ్య 6లో

# రుణమాఫీ పేరుతో రేవంత్ రెడ్డి మోసం

- రైతు రుణమాఫీపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు
- రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేస్తున్నారని కామెంట్
- ట్విట్టర్ వేదికగా కీలక ఆరోపణలు చేసిన కేటీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రైతుల పంట రుణాల మాఫీ ప్రక్రియను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రారంభించింది. మూడు దఫాలుగా చేయనున్న ఈ రుణమాఫీని ఆగస్టు 15 లోపు ప్రభుత్వం పూర్తి చేసేందుకు ప్రణాళికలు రచించింది. ఇందులో భాగంగా గురువారం లక్ష రూపాయల మేర రుణాలు ఉన్న రైతుల అకౌంట్లతో డబ్బు జమ చేసింది. ఈ క్రమంలో రైతులంతా ఆనందం వ్యక్తం చేస్తుండగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం కీలక వ్యాఖ్యలు చేశారు. రుణమాఫీ పేరుతో మరోసారి రైతులను రేవంత్ రెడ్డి 6లో

# ఏం సాధించారని

## కాంగ్రెస్ సంబరాలు జరుపుకుంటోంది.?



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) రుణమాఫీ చేశామంటూ కాంగ్రెస్ సంబరాలు చేసుకోవడం విడ్డూరమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏం సాధించారని సంబరాలు చేసుకుంటున్నారో చెప్పాలన్నారు. రబీ, ఖరీఫ్‌లో చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా? రుణమాఫీలో కోత పెట్టి రైతులను మోసం చేసినందుకా? అని ఎద్దేవా చేశారు. పంట నష్టపరిహారం ఇవ్వకుండా 6లో

### ఈ నిధులను రుణమాఫీకే

# వినియోగించాలి

## - ఇతర అప్పులకు జమ చేయవద్దు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను రుణమాఫీకే వినియోగించాలని, ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లోనూ జమ చేయవద్దని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సూచించారు. ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి ఆయన బ్యాంకర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు రుణమాఫీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ పథకం ద్వారా ఒకేసారి రూ.31 వేల కోట్లు ఏ రాష్ట్రంలోనూ మాఫీ చేయలేదన్నారు.ఆగస్ట్ నెల రాకముందే రుణమాఫీ కింద రూ.31 వేల కోట్లను విడుదల చేస్తామన్నారు. నేడు 11 లక్షలకు పైగా రైతులకు రూ.6 వేల కోట్లు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెలలోనె రెండో దఫా రూ.1.50 లక్షల వరకు రుణమాఫీ 6లో

# అత్యంత భారీ వర్ష సూచన

- తెలంగాణలో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు
- ఈదురుగాలులు, పిడుగులతో కూడిన వానలు
- ఒకేసారి రెండు ఆవర్తనాలు, పలు ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు



**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 4 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే ఉంది. దాదాపుగా తెలంగాణ రాష్ట్రమంతటా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములతో కూడిన వర్షాలతో పాటు బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 30–40 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. 6లో

# ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది

- ఎవరి స్థాయిలో వాళ్లు అమలు చేస్తున్నారని మండిపాటు
- హత్యలు, అత్యాచారాలకు చిరునామాగా ఏపీని మార్చేశారని ఆరోపణ
- అధికారం శాశ్వతం కాదన్న సంగతి గుర్తెరగాలంటూ చంద్రబాబుకు హితవు



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ లో రాక్షస పాలన కొనసాగుతోందని, రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ చీఫ్ జగన్ మండిపడ్డారు. వినుకొండలో వైసీపీ కార్యకర్త రషీద్ హత్యపై జగన్ స్పందించారు. రషీద్ కుటుంబానికి సానుభూతి తెలిపారు. కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టి 6లో

## రేవంత్ సర్కార్ చారిత్రాత్మక నిర్ణయం.

- గుంజపడుగు రైతు వేదిక వద్ద రేవంత్, శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం
- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని( ప్రశ్న న్యూస్) తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీకి నిధులు విడుదల చేయడం పట్ల మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని రైతు వేదిక వద్ద సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మాత్యులు, మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు క్షీరాభిశేఖం చేశారు. ముందుగా రైతు వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, చరిత్రలోనే కనివినీ ఎరుగని రీతిలో అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే ఏకకాల రుణమాఫీ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం స్వీకారం చుట్టడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. రాష్ట్రంలోని రైతులందరికి ఎన్నికల్లో ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీ హామీ మేరకు ముందుగా లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతులకు నిధులు విడుదల చేయడం అభినందనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి కొండ శంకర్, ఏఎంసి మాజీ చైర్మన్ ఆకుల కిరణ్, టీపీసీసి ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీ మెంబర్ శశిభూషణ్ కాచే, మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ-సురేష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీంఖాన్, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి ఊదరి శంకర్, నాయకులు ఊదరి లచ్చయ్య, కడారి బాపు, కవిత రమేష్, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## రేవంత్ సర్కార్ చారిత్రాత్మక నిర్ణయం.

రామగిరి రైతు వేదిక వద్ద రేవంత్, శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషే



మంథని ( ప్రశ్న న్యూస్) తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీకి నిధులు విడుదల చేయడం పట్ల రామగిరి మండలం గ్రామంలోని రైతు వేదిక వద్ద సింగిల్ విండో గంట వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ , మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు క్షీరాభిశేఖం చేశారు. ముందుగా రైతు వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ, చరిత్రలోనే కనివినీ ఎరుగని రీతిలో అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే ఏకకాల రుణమాఫీ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం స్వీకారం చుట్టడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. రాష్ట్రంలోని రైతులందరికి ఎన్నికల్లో ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీ హామీ మేరకు ముందుగా లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతులకు నిధులు విడుదల చేయడం అభినందనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో గంట వెంకటరమణారెడ్డి ఆరెల్లి దేవక్క కొమురయ్య తోట చంద్రయ్య తొట్ల తిరుపతి యాదవ్ రామ్మూర్తి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నా రు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండలంలోని గురువారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సొమ్మన్న గారి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ రైతు రుణమాఫీ అనేది గొప్ప కార్యక్రమమని దేశానికి ఆదర్శంగా నిలబడే అవకాశం తెలంగాణ ప్రజలు ఇచ్చిందన్నారు , కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే శిలా శాసనమని మరోసారి నిరూపణ అయిందన్నారు , పార్టీకి తీరని నష్టం జరుగుతుందని తెలిసిన మాట తప్పని మడమ తిప్పని నాయకురాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చిందన్నారు , గత పాలకుల రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి రెండుసార్లు మాట చెప్పారు మొదటి 5 ఏళ్లలో కెసిఆర్ 16,000 కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి 12 వేల కోట్లు మాత్రమే ఇచ్చారని వారు తెలిపారు రెండోసారి ప్రభుత్వంలో 12 వేల కోట్లని కేవలం 9,000 కోట్లు మాత్రమే చెల్లించారన్నారు, 10 సంవత్సరాలలో 21000 వేయి కోట్ల రూపాయలు రుణమాఫీకి కెసిఆర్ చెల్లించలేదు అన్నారు రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉన్న కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చలేకపోయారు , మే 6న 2022 న వరంగల్లోని లక్షలాదిమంది రైతుల సమక్షంలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారు సెప్టెంబర్ 17 2023 లో తుక్కుగూడలో సోనియా గాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఆనాడు సోనియా గాంధీ మాటిచ్చారు మాట ఇచ్చిన ప్రకారమే రైతులకు మూడు దశలుగా రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపించారని మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్. మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శి మారిల్లి అనిల్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పిసిఎస్ చైర్మన్ నాగయ్య. మాజీ సర్పంచులు వెంకట్ గౌడ్ (గజిని)మన్నె శ్రీనివాస్ . నాగరాణి నర్సింలు.మాజీ ఎంపీటీసీ నారాయణ.

కాంగ్రెస్ నాయకులు దర్జీ రాజు . ఆళ్లగడ్డ నరసింహులు సత్యనారాయణ తుక్కాపూర్ రాములు పీఎస్ పల్లి సత్యనారాయణ. కాల్వ గడ్డ నర్సింలు, కోళ్ల సత్యం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందేలా కట్టుదిట్టమైన చర్యలు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- ఫిర్యాదుల నమోదుకు 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ తో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు
- 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు తీసుకున్న రుణాలు, రెన్యువల్స్ మాఫీ
- ప్రతి కుటుంబం ప్రామాణికంగా 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింపు
- రైతు రుణమాఫీపై బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





మంథని ( ప్రశ్న న్యూస్) పెద్దపల్లి, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీపై బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి 2 రెండు లక్షల వరకు అసలు, వడ్డీ మాఫీ అవుతుందని అన్నారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని, ఈ అంశం పట్ల రైతులలో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.రైతు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం జమ చేసిన వెంటనే బ్యాంకులు లోన్ ఖాతా నుంచి సంబంధిత సొమ్మును రైతుల సేవింగ్స్ ఖాతాలోకి బదలాయింపు చేయాలని కలెక్టర్ సూచించారు.వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకులు, డీసీబీ పూల్ కు వచ్చే రుణ మాఫీ సొమ్ము సంబంధిత రైతులకు చేరేలా వ్యవసాయ విస్తరణ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీ ఫిర్యాదులను టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయవచ్చురుణమాఫీ పథకంపై రైతులు ఫిర్యాదులను నమోదు చేస్తే 30 రోజులలో పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ సైతం ఏర్పాటు చేశామని, రుణమాఫీ పథకంపై రైతులు తమ సందేహాలను 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. రుణమాఫీకి సంబంధించి వచ్చే ప్రతి ఫిర్యాదు జాబితా రూపొందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీకి సంబంధించి జారీ చేసిన ఆదేశాలు క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేసి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా సజావుగా ప్రక్రియ జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న సాగు పనులపై కలెక్టర్ వ్యవసాయ అధికారులతో సమీక్షించారు. క్రాప్ బుకింగ్ ప్రక్రియపై వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పూర్తిస్థాయిలో బుకింగ్ జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. నాట్లు వేసేందుకు అవసరమైన మేర ఎరువుల స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని, మండల స్థాయిలో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయా లేదా చెక్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతు భీమా పథకం క్రింద సంబంధిత రైతు కుటుంబాలకు పది రోజుల కంటే ఆలస్యం కాకుండా లబ్ధి చేకూరేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రుణమాఫీ టోల్ ఫ్రీ నెంబర్ 18005995459 ను జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఎల్.డి.ఎం.వెంకటేష్, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోపన్ పల్లి తాండ నూతన ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి తాండలో రూ.28.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన ఫ్లైఓవర్ పనులను గురువారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి,ఆర్ అండ్ బీ, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ఐటీ ప్రాంతాలు,రద్దీ ఉండే ప్రాంతాలలో చుట్టూ ప్రక్కల ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం,ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని హంగులతో, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఫ్లై ఓవర్ల నిర్మిస్తున్నారని ఆయన అన్నారు.ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం వలన గోపన్ పల్లి తాండ, తెల్లాపూర్, నల్లగండ్ల ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ చిక్కులు తగ్గనున్నాయని అన్నారు.గోపన్ పల్లి తండా చౌరస్తా వద్ద వై ఆకారంలో ఈ ఫ్లై ఓవర్ ను నిర్మించారన్నారు.

గౌలిదొడ్డి నుండి వన్ వే ట్రాఫిక్ తరహాలో గౌలి దొడ్డి నుండి నల్లగండ్ల వైపు 430 మీటర్ల పొడవు, గౌలిదొడ్డి నుండి తెల్లాపూర్ వైపు 550 మీటర్ల పొడవు, ఉంటుందని తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ఇప్పటికే ప్రధాన ట్రాఫిక్ సమస్యలు ఉన్న ప్రదేశాల్లో ఫ్లైఓవర్లు, అండర్ పాసులు నిర్మించి తీవ్రమైన ట్రాఫిక్ సమస్యల నుంచి ప్రజలకు విముక్తి కలిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి, ఆర్ అండ్ బీ అధికారులు డీ ఈ సీతారామయ్య, ఏ ఈ అజయ్ కుమార్,ఈ ఈ శ్రీనివాస్, డిఈ స్ట్రీట్ లైట్స్ మల్లికార్జున్, ఏ ఎం ఓ హెచ్ నగేష్ నాయక్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు శేఖర్, ప్రభాకర్, ప్రకాశ్, శ్రీరాములు, రమేష్, రాజు, నర్సింగ్ నాయక్, నరేష్, స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే రుణమాఫీ రైతుల ఖాతాల్లోకి రూ.7వేల కోట్లు

- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది.తాజాగా ఆగస్టు లోపే మూడు దశల్లో రుణమాఫీ పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నమాట తెలిసిందే.ఇచ్చిన మాటను నెరవేరుస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజల తరపున ఆయన చిత్రపటానికి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ జనాబ్ హమీద్ పటేల్, నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు, నాయకులతో కలిసి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవదాయ శాఖ కార్యాలయం ముందు రైతులు ధర్నా

- పేదలకే భూమి చెందాలి దేవాదాయ శాఖ కార్యాలయము ముందు ధర్నా

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) రైతులకు పట్టా లేచి సావు చేసుకోనేందుకు అనుమతి ఇవ్వాలి లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాముసంగారెడ్డి జిల్లాలోని దేవాదాయ శాఖ కార్యాలయం ముందు మెదక్ జిల్లా చేగుంట మండలం చిట్టోజీ పల్లి గ్రామ రైతులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం రైతు సంఘం జిల్లా నాయకులు మద్ది లక్ష్మీ నరసయ్య గారు మాట్లాడుతూ చితోజి పల్లి గ్రామ శివారులో సర్వేనెంబర్ 266/1 లోగల భూమిలో గ్రామ రైతులు సుమారు 200 కుటుంబాలు సాగు చేసుకుని కుటుంబాలు పోషించుకుంటున్నారు 1954. 55. కసర పానీ ప్రకారం ప్రభుత్వ భూమి అనంతరం 1964. 65 కాలంలో భూమి యజమాని భూదాన యజ్ఞ బోడుకు దానం చేశారు రైతులు కాస్తులో ఉన్న రైతులకు 60 నుండి 70 సంవత్స వరకు సాదా బైనామా రాసిస్తూ రైతులకు వెంకట కిషన్ రావు తండ్రి వెంకట రామారావు గారు రసీదులు ఇచ్చారు అనంతరం 74లో సీలింగ్ చట్టం ద్వారా రైతులకు పట్టాలు పంపిణీ చేశారు

అనంతరం 1993లో రైతులకు మళ్లీ పట్టాలు ఇచ్చారు అనంతరం 2004లో భూదాన యజ్ఞ బోర్డ్ ద్వారా రైతులకు 92 మందికి పట్టాలు రైతులు భూమిలో కాస్ట్ చేసుకొని జీవనం జరుపుకుంటున్న వారిని బెదిరింపుల గురిచేస్తూ ఆభూమి మళ్లీ భూదాన బోర్డు ద్వారా మాభూమి మాకు ఇచ్చారని కొంతమంది రైతులను భయభ్రాంతులకు గురిజేస్తూ కోర్టు నుంచి నోటీసులు పంపించారు రైతులు కోర్టులో రైతులకున్న ఆధారాలు పట్టాలు జవాబు ఇచ్చారు 16-07-2024రోజునమెదక్ జిల్లా దేవాదాయ శాఖ వారు రైతులకు 266 సర్వే నంబరు భూమిని వెంకటేశ్వర స్వామికి రిజిస్ట్రేషన్ చేస్తున్నామని నోటీసు పంపించారు ఇట్టి భూమిని రైతులు సాగు చేసుకుంటున్న మళ్లీ రైతులకు భయపెట్టిస్తూ నోటీసులు జారీ చేస్తున్నారని అన్నారు ఎన్నిసార్లు ప్రభుత్వం నుండి భూదాన యజ్ఞ బోర్డు నుండి పట్టాలు వచ్చిన రికార్డు ధరణి ఆన్లైన్ లో పొందుపరచకుండా మోసం చేశారని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం దేవాదాయ శాఖ వారు స్పందించి వెంకటేశ్వరస్వామి దేవాలయానికి రిజిస్ట్రేషన్ చేయడాని ఆపాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు యేసు మల్లయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులా పట్ల ఆపద భాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి



నిర్మల్ (ప్రశ్న న్యూస్) పెంబి మండలం నాగపూర్ గ్రామంలో రైతులు రైతు రుణమాఫీ అమలు చేయడం పై హర్షం వ్యక్తం చేస్తూ నాగపూర్ గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి అలగే ఖానాపూర్



ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు చిత్ర పాటలకు పాలాభిషేకం చేశారు. అలాగే ఎనికల హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తోందన్నారు.

# దేశంలోనే చారిత్రాత్మకం రైతు రుణమాఫీ

- ఒకే విడతలో 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ
- ఆరు గ్యారంటీల అమలుకే ప్రథమ ప్రాధాన్యత
- రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- జిన్నారం మండలం సోలక్ పల్లి గ్రామంలో రైతు రుణమాఫీ సంబరాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు (ప్రశ్నన్యూస్) దేశం లోనే మొట్టమొదటిసారిగా రైతుల సంక్షేమం కోసం ఒకే విడతలో 31 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా రైతు రుణమాఫీ ప్రక్రియలో మొదటి విడతలో లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేసిన సందర్భంగా గురువారం సాయంత్రం జిన్నారం మండలం సొలక్ పల్లి గ్రామ పరిధిలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సంబరాల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం రుణమాఫీ పొందిన రైతులకు మిఠాయిలు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా



రూపాయల వ్యవసాయ రుణాలను మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఆగస్టు నెలాఖరులోపు రెండు లక్షల రూపాయల లోపు రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడమే

ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీకి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 31 వేల కోట్ల

లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ అంశాన్ని గడపగడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. మొదట విడతలో పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు క్లస్టర్ల పరిధిలోని 2843 మంది రైతులకు లక్ష రూపాయల లోపు రుణాలు మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. రుణమాఫీ ప్రక్రియ అనంతరం తిరిగి రుణాలను అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు ఇంట సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం మధు, గాలి అనిల్ కుమార్, ప్రభాకర్, రవీందర్ గౌడ్, విజయ్ కుమార్, వడ్డే కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, వ్యవసాయ శాఖ అధికారులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అన్నారు. రాష్ట్ర

## రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం ప్రాజెక్ట్ రామడుగు గ్రామంలో రైతు వేదికలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి తో, రైతులకు వీడియో కాన్ఫరెన్స్ మండల వ్యవసాయ శాఖ అధికారులు ఎర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విసి లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పకుండా అధికారంలోకి రాగానే మొదటి విడతగా రైతులకు లక్ష రూపాయల లోపు రుణ మాఫీ జరిగిందని, అలాగే రెండో విడత, మూడో విడత రుణ మాఫీ చేస్తామని, రేషన్ కార్డు తప్పనసరి కాదన్నారు. రైతులు ఆందోళన చెందకూడదని ప్రతి రైతుకూ న్యాయం జరిగెల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండలాధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తాం ఇది మొదటి విడతనే ఇంకా రెండు విడతల లో అందరికీ మాఫీ జరుగుతుందని అన్నారు రైతులు ఏ మాత్రం నిరాశ చెందవద్దని ఆగస్టు 15 వరకు ప్రతి రైతుకు రుణమాఫీ అందించి తీరుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, జిల్లా కమిటీ మహేందర్, గ్రామ అధ్యక్షుడు ఆనంద్, నర్సారెడ్డి కోతి, వి డి సి చైర్మన్ మహిపాల్ రెడ్డి, సంజీవ్, విడీసీ సభ్యు లు జైపాల్ రెడ్డి, రవితేజ ఉపాధ్యక్షులు రాజన్న కొరట్పల్లి, నరేష్ దుమల అధికారుల, రైతులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేలూరుపాడు వాగులో కొట్టుకుపోయిన కారు

## కారులో ఉన్న అందరు సేఫ్



పోలవరం( ప్రశ్న న్యూస్) ఏలూరు జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు, ఉగ్రరూపం దాల్చాయి వేలేరుపాడు మండలం కొయ్య మాధారం నుంచి నుంచి అల్లూరి నగర మధ్యలో ఉన్న వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తుంది ఈ రోజు వాగు దాటే క్రమంలో ఓ కారు కొట్టుకుపోయింది ఈ కారులో ఐదు ఉన్నట్లు సమాచారం డ్రైవర్ రామారావు జ్యోతి కుందన కుమార్ సాయి జ్యోతి జగదీష్ కుమార్ గా గుర్తించారు పొదల్లో చిక్కుకొని ఉన్నవారిని రక్షించేందుకు గజ ఎదగాలను రప్పించారు వాగులో కారు కొట్టుకుపోయిన విషయం తెలిసిందే స్థానికులు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా ముందుగా బాలుడు జగదీష్ కుమార్ క్షేమంగా బయట పడ్డాడు కొద్దిసేపటికే మిగతా నలుగురు రామారావు జ్యోతి కుందన కుమార్ సాయి జ్యోతి బయటపడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు

## వరదల్లో చిక్కుకున్న స్కూల్ బస్సు



పోలవరం (ప్రశ్న న్యూస్) ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలంలో గత రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు కొండ వాగులు పొంగిపొర్లుతున్నాయి జంగారెడ్డిగూడెం కు చెందిన ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు వాగు దాటుతుండగా వరదల్లో చిక్కుకుంది స్థానికులు గమనించి వెంటనే విద్యార్థులను బస్సులోంచి కిందకు దింపేయడంతో పేను ప్రమాదం తప్పింది.

## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ధరూర్ (ప్రశ్నన్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి మాజీ జెడ్పి చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య ఆదేశానుసారం ధరూర్ మండల కేంద్రంలోని వైఎస్ఆర్ చౌరస్తా నందు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి సిఎం రేవంతన్న కు క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీ లను నెరవేర్చలేదనిజి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతగా 1 లక్ష లోపు రుణమాఫీ కి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి జాంపల్లి పద్మ వెంకటేశ్వర రెడ్డి డి ఆర్ శ్రీధర్ ధరూర్ కుర్వ శ్రీను సత్యనారాయణ జంగిలప్ప కపట్రల వెంకట్రాములు రాజారెడ్డి పర్చర్ల ఆంజనేయులు తోట రాముడు ఓబులోనిపల్లి పరుశరాముడు సవారన్న ధర్మారావు నర్సిరెడ్డి కర్రెప్ప రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రతీ రైతుకు రుణ విముక్తి చేయాలన్నదే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- టీపీసీసీ అధికార ప్రతినిధులు సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా గాంధీ భవన్ లో బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని కాంగ్రెస్ శ్రేణులు భారీగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్, ఫిషెర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధులు సత్యం శ్రీరంగం, కమల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ లో మీడియా సమావేశంలో సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్ ద్వారా రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

ఆగస్టు 15 లోగా మాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని లోక్ సభ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు. ఇచ్చిన మాట కట్టుబడి అమలు చేస్తున్నారని అన్నారు. రైతు రుణమాఫీ చేయాలంటే దమ్ము ధైర్యం కావాలని, అలాంటి ధైర్యం చేసిన రేవంత్ రెడ్డికి, అలాగే రైతులకు రుణమాఫీ చేసి రైతులకు వెన్నుదన్నుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందనలు తెలిపారు. ప్రతీ రైతుకు రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతీ రైతు కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ జరిగిందని, లక్షల కుటుంబాలకి న్యాయం జరిగిందని, రైతులు ఇంత పెద్ద ఎత్తున పండుగ చేసుకోవడం అంటే మొదటిసారిగా చూస్తున్నామని అన్నారు. కెసిఆర్ హయాంలో రెండు లక్షల రుణమాఫీ అసాధ్యం అన్నాడు. అలాగే ఒక లక్ష రుణమాఫీకి రూ. 19 వేల కోట్లు అవుతాయన్నారు. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ముప్పైవేల కోట్లతో రుణమాఫీ చేస్తుందని, దేశంలోనే తెలంగాణ చరిత్ర సృష్టిస్తుందని, అన్ని రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శం కావాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నటువంటి రాహుల్ గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డకి ధన్యవాదాలు తెలియచేసారు.

## రైతు క్షేమంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుంది

- కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) దేశ, రాష్ట్రంలో రైతు సుభిక్షంగా ఉంటే గ్రామాల్లో సుభిక్షంగా ఉంటుందని తద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్రంలో గురువారం రైతు రుణమాఫీ ప్రకటించిన నేపథ్యంలో బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కల చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులతో కలిసి రమేష్ పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు రైతు రుణమాఫీని గడువు లోపల అమలు చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శం అన్నారు. ఇలాంటి పథకాన్ని దేశమంతా అమలు చేసి రైతు రాజ్యం కోసం కృషి చేయాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు, పుష్పా రెడ్డి, లక్ష్మయ్య, దినేష్, శ్రీకాంత్, శివ, చున్ను పాషా, కుక్కల రమేష్, మధు గౌడ్, అస్లాం, వరహాల స్వామి, రేష్మ , సంధ్య, రేణుక, కల్పనా తదితరులు పాల్గొన్నారు

## ఫతేనగర్ డివిజన్ పార్ధివాడ బస్తీలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యటన



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పార్ధివాడ బస్తీలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఏఈ పవన్ తో కలిసి గురువారం స్థానిక సమస్యలపై పర్యటించారు. ఈ సందర్భంగా పాత కమిటీ హాల్ లో వసతులు కల్పించాలని మరమత్తులు చెప్పించాలని స్థానికులు కోరడం జరిగింది అలాగే కొందరు వయోవృద్ధులకు నూతన పెన్షన్లు కోరడం జరిగింది అలాగే నిర్మితమవుతున్న స్కూల్ బిల్డింగ్ పనులను కూడా పరిశీలించి 2 నెలలో పనులు పూర్తి చేసి స్కూల్ కి అప్పజెప్పాలని ఏఈ పవన్ ను ఆదేశించారు. అదేవిధంగా అతి త్వరలో కమిటీ హాల్ కు మరమ్మతులు చేసి అదే కమిటీ హాల్లో యువత కొరకు జిమ్ కూడా సాంక్షన్ అయ్యిందని అతి త్వరలో జిమ్ ను కూడా యువత కోసం అందుబాటులోకి తెస్తామని కార్పొరేటర్ స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గణేష్, జయమ్మ అంజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుంజవరం రేపల్లెవాడ వాగులు కల్వర్టు



పోలవరం (ప్రశ్న న్యూస్) గుంజవరం రేపల్లె వాడ వాగులు కల్వర్టుపై ప్రవహించి చోట ప్రమాదల నివారణకు ట్రాఫిక్ స్టాప్ ఏర్పాటు చేసి పోలీసుపికెట్ ఏర్పాటు చేయడమైనది ఏవేని ఇతర వాగులు జలాశయాలు గోదావరి నడలలోకి వెళ్లడం గాని దాటడం గాని చేయవద్దని కోరుచున్నాము ఇందుమూలంగా అధిక వర్షాల కారణంగా ప్రజలు తీగ పడిన కరెంటు తీగలు వాగులు వంకలు, పాతబడిన బిల్డింగ్లు వద్ద నివశించడాలు నిల్చోడాలు పిడుగుపాటుకు ఆస్కారం ఉన్న పచ్చని చెట్లు వద్ద పొలాల్లో ఉండవద్దని ప్రకటించారు

# ఓజిలిలో నెలవల విజయశ్రీ విజయోత్సవ సభను విజయవంతం చేయండి

## మండల కన్వీనర్ విజయ్ కుమార్ నాయుడు



ఓజిలి (ప్రశ్న న్యూస్ ) సూళ్లూరుపేట నియెజకవర్గ టీడీపీ ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన సందర్భంగా ఓజిలిలో శుక్రవారం జరగబోయే నెలవల విజయశ్రీ విజయోత్సవ సభను పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గజ్జెలపూడి విజయ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం ఓజిలికి తెలుగుదేశం పార్టీ విజయోత్సవ సభ కుముఖ్యఅతిథిగా సూళూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొనడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. -సభా ప్రాంగణాన్ని పరిశీలించిన టిడిపి నేతలు ఓజిలి మండల కేంద్రము లో తెలుగుదేశం పార్టీ సులూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పర్యటన సందర్భంగా ఓజిలి మండల కేంద్రంలోని కార్యక్రమం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా గురువారం తాసిల్దార్ నాంచారయ్య ,మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. వారి వెంట తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఓజిలి భాస్కర్, నాయకులు తదితరులు ఉన్నారు.

# కొణిదల సోదరులు దాతృత్వంతో ఆర్ వో వాటర్ ప్లాంట్ వితరణ



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) గూడూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం చిల్లకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు కొణిదల ముని రామయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు కొణిదెల మునిభాస్కర్ మరియు పిడిజీ కొణిదల మునిగిరీష్ దాతృత్వం తో ఆర్.వో. మంచినీటి శుద్ధి పరికరము బహుకరించబడినది.ఈ కార్యక్రమం లో రోటరీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ప్రసంగిస్తూ, పాఠశాల ఉపాధ్యాయులు కోరిన వెంటనే స్పందించి సహాయం చేసిన మునిబాస్కర్, మా పిడిజీ మునిగిరీష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రధానోపాధ్యాయులు ప్రసంగిస్తూ రోటరీ క్లబ్ సేవలను ప్రస్తుతించారు.దాత ముని భాస్కర్ ప్రసంగిస్తూ మేము ఇచ్చిన ఈ మంచినీటి పరికరము ను జాగ్రత్తగా వాడుకోవాలని, అది అందరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ప్రసంగిస్తూ పిల్లలు అందరూ బాగా చదువుకుని ఉన్నత పౌరులు గా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి జి.జి.నాయుడు,దాతలు ముని భాస్కర్,పిడిజీ మునిగిరిష్, రోటరీ పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్స్ దశరధ రామిరెడ్డి, శ్యామ్ సుందర్ రావు, పాస్ట్ ప్రెసిడెంట్స్ రఘురామిరెడ్డి, హరిప్రసాద్ ,పి.వి.కృష్ణయ్య, కిరణ్ చక్రవర్తి,రామకృష్ణ స్వరూప్,రోటేరియన్స్ రవీంద్ర రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి,మల్లయ్య, సురేష్ రెడ్డి, రవికుమార్, రాంప్రసాద్, బలరాం రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పీటర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డు ప్రాముఖ్యత లేకుండా జర్నలిస్ట్ పిల్లలందరికీ

## ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో 50శాతం ఫీజు రాయితీ ఇవ్వాలి: కల్లూరు ధర్మేంద్ర



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అక్రిడిటేషన్ కార్డు ప్రాముఖ్యత లేకుండా జర్నలిస్ట్(పత్రిక, మీడియా, ఫోటో) పిల్లలందరికీ ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో 50శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల రంగారెడ్డి జిల్లా విద్యాశాకాధికారి విడుదల చేసిన ప్రకటన అర్థరహితమని, అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్ట్ లకు మాత్రమే 50 శాతం రాయితీ అని ప్రకటించడం సరికాదన్నారు. మూడు సంవత్సరాలు నిరంతరంగా పని చేస్తున్న జర్నలిస్టులందరికీ అవకాశం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. చాలీచాలని జీతభత్యాలతో జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు.

# నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలకులదే

## కాంగ్రెస్ ప్రభుత్వం సత్వరమే జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలి:వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలకులదేనని, కాంగ్రెస్ ప్రభుత్వం సత్వరమే జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో, ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పేరబోయిన మహేందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ కె. ధర్మేంద్ర మాట్లాడుతూ నిరుద్యోగులకు ప్రభుత్వ రంగ సంస్థల ద్వారానే ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు పెద్దపీట వేయాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని పోటీ పరీక్షలు రాసే కొత్త అభ్యర్థులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.2023 విద్య సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది ఉన్నారని. వాస్తవానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేసినదని, పోటీ పరీక్షల నిర్వహణలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా లక్షలాదిమంది యువత భవిష్యత్ అంధకారంలోకి నెట్టివేయబడిందని వారు గుర్తు చేశారు.టీజీపీఎస్సీ లో జరిగిన పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజీ ల కారణంగా నిరుద్యోగులలో అసహనం వ్యక్తం అయిందని, దీని కారణంగానే లక్షలాది మంది నిరుద్యోగులు గత ప్రభుత్వాన్ని జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి ఇంటికి సాగనంపారని వారు అన్నారు. మరల ఎన్నో ఆకాంక్షలతో తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ తో నైనా తమ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుంటున్న యువత ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని అన్నారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించాలని, పరీక్షలు నిర్వహించాలని, ఫలితాల విడుదల, నియామకాలు వంటివి పారదర్శకంగా చేపట్టాలని ఇవ్వన్నీ జరగాలంటే ఉద్యోగ కాలమానిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి, ఏ ఐ వై ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ సమాజ హితం కోసం నిస్వార్థంగా పనిచేసేది యువత అని వారు ఉద్ఘటించారు. అటువంటి సమాజ హితం కోసం యువత నిర్విరామంగా కృషి చేయాలన్నారు.మాధకద్రవ్యాలు, మద్యపానం పట్ల దూరంగా ఉండాలని వారు అన్నారు. పాలకుల యువజన వ్యతిరేక విధానాలపై ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి యుగంధర్,ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఏ ఐ వై ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్ చంచుల మురళి, నేతలు హేమంత్, కళ్యాణ్, ప్రశాంత్,పవన్, వెంకటేష్, రాజు,శంకర్, సురేష్, సదాశివ, లతో పాటు 10 మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు రెండు లక్షల రుణమాఫీ చారిత్రాత్మకం

- రాహుల్ గాంధీ మాట ఇచ్చారు- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారు
- ఓయూ జేఏసీ చైర్మన్ %&% కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఓయూలో సంబురాలు



ఓయూ (ప్రశ్న న్యూస్) ఉస్మానియా యూనివర్సిటీ ఓయూ జేఏసీ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అంతేకాకుండా రాహుల్ గాందీ, సోనియాగాంధీ, రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క ఫొటోలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ గురువారం మొదలుపెట్టింది అని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో రైతుల సంక్షేమం మరియు అభివృద్ధే లక్ష్యంగా రైతు సంఘర్షణ సభ వేదికగా వరంగల్ డిక్లరేషన లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి తుక్కుగూడలో ప్రకటించినట్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.2 లక్షల వరకు రైతు రుణాలను మాఫీ చేస్తాం అని ఇచ్చిన మాటను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేసి చూపించింది అని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దేశ చరిత్రలోనే ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలువబోయే మహత్తర కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం గురువారం శ్రీకారం చుట్టింది. ఒక లక్ష వరకు రుణమాఫీ నేరుగా రైతు ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా పులిగంటి వేణుగోపాల్ కాంగ్రెస్ యువజన నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అంతటా నేడు రైతులలో ఒక పండగ వాతావరణం నెలకొంది. అంతేకాకుండా ఈ నెల చివరి వరకు లక్షన్నర రూపాయలు, ఆగస్ట్ 15 వరకు రెండు లక్షల వరకు రైతుల రుణాలను మాఫీ చేయడం జరుగుతుంది అని అన్నారు. కాగ్రెస్ ప్రభుత్వం రైతులు పేద ప్రజల పక్షమే అని వారి సంక్షేమ మే లక్ష్యంగా పని చేస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, ప్రవీణ్, యుగంధర్, భాస్కర్, రాజేందర్, కుమార్, జోషి, అజయ్, శ్రీనివాస్, ప్రశాంత్, రాము, మహేష్, సంతోష్, వేణు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై భారం పడకుండా పనిచేస్తున్న ప్రభుత్వం

- అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించిన ఎమ్మెల్యే అఖిలప్రియ
- అఖిలమ్మ తోనే ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం



**ఆళ్లగడ్డ:** నిత్యవసర వస్తువుల ధరల స్థిరీకరణ లక్ష్యంగాప్రజలపై భారం పడకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోలేగుండ్ల నరసింహుడు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్టీ సెల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే శ్రీమతి భూమ అఖిలప్రియ తోనే సాధ్యమన్నారు. అభివృద్ధి సంక్షేమపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టి సారించారని తెలిపారు. పేద ప్రజలకు కందిపప్పు బియ్యం ధరలను తగ్గించి అమ్మాలనే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాలతో ఆళ్లగడ్డ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పౌర సరఫరాల శాఖ బియ్యం కందిబేళ్ల ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారన్నారు. కావున ప్రజలందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఉచిత ఇసుక విధానాన్ని తెచ్చిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకుంటూనే... ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్క హామీని టిడిపి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఆళ్లగడ్డ శాసనసభ్యులు శ్రీమతిభూమా అఖిలప్రియ నాయకత్వంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. వికలాంగులకు వయోవృద్ధులకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ పెంచారని సంతోషం వ్యక్తం చేశారు. ఆగస్టు 15 తారీకు నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాల పథకాన్ని ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి కార్యకర్తలు కండ్రై శివకృష్ణ , రాము, జయరాముడు ,నాసారి కాశయ్య ,భనేటి సతీష్, పెనుబండి రమణమ్మ, కళింగిరి వివేక్ తదితరులు ఉన్నారు

# వినుకొండలో దారుణ హత్య..

## - వినుకొండ టౌన్ నడి రోడ్డులో వైసిపి నాయకుడు రషీద్ దారుణ హత్య ఘటన..



**వినుకొండ** విచక్షణా రహితంగా వినుకొండ టౌన్ వైసిపి నాయకుడు రషీద్ ను అత్యంత దారుణంగా కత్తితో నరికిన చంపిన టీడీపీ నేత. జి వి. ఆంజనేయులు ముఖ్య అనుచరుడు. చేతులు మెడ ను కత్తితో పూర్తిగా నరికివేత, రషీద్ చనిపోయే వరకు కత్తి ఇష్టానుసారంగా నరికిన నిందితుడు.వందల మంది జనం చూస్తుండగా టౌన్ లో పూర్తి పోలీసు బందోబస్తు ఉండగా దారుణ హత్య ఇంతటి దారుణమైన పాశవిక హత్యతో ఒక్క సారిగా షాక్ కి గురైన వినుకొండ ప్రజలు రాష్ట్రంలో ఆగని టీడీపీ అరాచకాలు రాష్ట్రంలో సామాన్య ప్రజలకు భద్రత కరువు రషీద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచారు.

# పరవళ్ళు తొక్కుతున్న బొగత జలపాతం

- బొగత జలపాతానికి భారీగా చేరిన వరద నీరు
- పర్యాటకులను కనువిందు చేస్తున్న జలపాతం

**ములుగు** ఎగువ కురుస్తున్న భారీ వర్షాలతో పాటు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ములుగు జిల్లా వాజేడు మండలం లోని బొగత జలపాతం పరవళ్ళు తొక్కుతుంది..బొగత జలపాతం వద్ద భారీగా వరద నీరు చేరడంతో పర్యాటకులు జలపాతాన్ని చూసి మంత్ర ముగ్దులవుతున్నారు. పర్యాటకులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి జలపాతాల అందాలను చూసి ఎంజాయ్ చేస్తున్నారు.జలపాతం వద్ద భారీగా వరద నీరు చేరడంతో పర్యాటకులు నీటి కొలనులో కి వెళ్ళే అవకాశం లేకపోవడం తో జలపాతం వద్దనే జలపాత అందాలను చూసి ఎంజాయ్ చేస్తున్నారు.పాల నురుగు వలె జారిపోతున్న జలపాతాల్ని చూడడానికి రెండు కళ్ళు సరిపోవడం లేదని పర్యాటకులు అంటున్నారు.జలపాతం వద్ద వరద నీరు చేరడంతో అధికారులు పర్యాటకులను నీటి కొలనులోకి వెళ్లకుండా జాగ్రత్త లు తీసుకుంటున్నారు.

# నడిరోడ్డుపై వైసీపీ కార్యకర్త దారుణ హత్య..

## - రాష్ట్రపతికి ఫిర్యాదు!

**వినుకొండ :** నడిరోడ్డుపై వైసీపీ కార్యకర్త దారుణ హత్య.. రాష్ట్రపతికి ఫిర్యాదు..పల్నాడు జిల్లా వినుకొండలో జరిగిన వైసీపీ కార్యకర్త హత్యపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వైసీపీ ఫిర్యాదు చేసింది. “ఆంధ్రప్రదేశ్‌లో ఇది వెరీ బ్యాడ్ మార్నింగ్ రాష్ట్రపతి మేడం. ఈ విషయంలో మీరు జోక్యం చేసుకుని, రాష్ట్ర ప్రజలను కాపాడండి. అలాగే మాకు ప్రతి భారతీయుడి మద్దతు కావాలని కోరుతున్నాం” అని రాష్ట్రపతిని ట్యాగ్ చేస్తూ వైసీపీ ట్వీట్ చేసింది.

# విశాఖలో బరితెగిస్తున్న మందుబాబులు



**విశాఖపట్నం** మొన్న కానిస్టేబుల్ అప్పారావు ఘటన మరవకముందే తాజాగా మరో ఘటన జరిగింది. ట్రాఫిక్ పోలీసులు పై టీడీపీ అధికార పార్టీ నేతలు వీరంగం సృష్టించారు. నేను మంత్రి అచ్చనీ నాయుడు తాలూకా అంటూ హల్చల్ చేసాసడో నేత. అర్ధరాత్రి మద్యం మత్తులో పోలీసుల పై మందుబాబులు వీరంగం చేసారు. మద్దిలపాలెం నడిరోడ్డుపై పోలీసులపై నానా దుర్భాషలు ఆడారు. ట్రాఫిక్ పోలీసులతో అధికార పార్టీ నేతల వాగ్వాదం జరిగింది. కేంద్ర,రాష్ట్ర మంత్రుల పేరుతో పోలీసులను బెదిరించారు. మద్దిలపాలెం సిగ్నేల్ జంక్షన్ వద్ద హైడ్రామా నడిచింది. తాగి కారు నడిపిన సదరు వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదయింది.ఎస్సై, సీఐ, సీపీలను వీఆర్ కు పంపిస్తామని నేతలు వార్నింగ్ ఇచ్చారు.

# ఘనంగా లింగని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు





తార్నాక (ప్రశ్న న్యూస్) అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ భర్త లింగని శ్రీనివాస్ బర్తడే వేడుకలు అడ్డగుట్టలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి పద్మారావు గౌడ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పాలకూర శ్రీనివాస్ గౌడ్ శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనం

చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు వేదికల్లోని రైతులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పలువురు రైతులతో ముచ్చటించారు రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా రైతులంతా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే వరంగల్‌కు చెందిన ఓ రైతు చేసిన విజ్ఞప్తికి రేవంత్ రెడ్డి ఓకే చెప్పారు. వరంగల్‌లోని బొల్లికుంట రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్లయ్య అనే రైతు సీఎం రేవంత్ రెడ్డితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడాడు. రుణమాఫీ చేసినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తమకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని గురువారం నెరవేర్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా రాహుల్ గాంధీతో వరంగల్‌లో ఓ భారీ బహిరంగ సభ నిర్వహించాలని తద్వార రైతులమంతా ఆయనకు ధన్యవాదాలు చెప్పుకుంటామని విజ్ఞప్తి చేశారు. ఎల్లయ్య చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రేవంత్ రెడ్డి కీలక ప్రకటన కూడా చేశారు. ఈ నెలాఖరులోగా రాహుల్ గాంధీతో వరంగల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. కనీసం 5 లక్షల మంది రైతులతో ఈ అభినందన సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎల్లుండి ఢిల్లీకి వెళ్తున్నానని రాహుల్ గాంధీతో ఈ సభ గురించి మాట్లాడి ఒప్పిస్తానని రేవంత్ రెడ్డి తెలిపారు. ఎల్లయ్య ఇచ్చిన సూచనను కచ్చితంగా అమలయ్యేలా చూస్తామని సీఎం మాట ఇచ్చారు. మరోవైపు.. గత ప్రభుత్వం రుణమాఫీ అమలు చేస్తామని ఐదేళ్లు కాలయాపన చేసిందని అయినా సరిగ్గా అమలు చేయలేకపోయిందని రేవంత్ రెడ్డి తెలిపారు. కానీ తాము ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ నెలాఖరు నాటికి రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేస్తామన్నారు. పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ ఉంటుందని మరోసారి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డు అని తెలిపారు. మూడు దశల్లో రుణాల మాఫీ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు ఉన్న రుణాన్ని మాఫీ చేయనున్నారు. ఈ మేరకు 11,08,171 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,098 వేల కోట్లను విడుదల చేశారు. కాగా రెండో విడతలో లక్షన్నర వరకు ఉన్న రుణాలను నెరాఖరులోగా మాఫీ చేయనున్నారు. ఇందుకు 8 వేల కోట్లు అవసరమని అంచనా. ఇక మూడో విడతలో లక్షన్నర నుంచి 2 లక్షల వరకు ఉన్న రుణాలను ఆగస్టు 15లోపు జమ చేయాలని సర్కార్ నిర్ణయించింది. మూడో విడత రుణమాఫీకి 15 వేల కోట్లు అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో మొత్తంగా 31వేల కోట్లను రైతుల ఖాతాల్లో జయ చేయనుంది ప్రభుత్వం.

# నీట్ ఫలితాల విడుదలకు లైన్ క్లియర్

జేబీ పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన త్రిసభ్య బెంచ్ ఇవాళ కీలక తీర్పు వెలువరించింది. ఈ ఏడాది నీట్ పరీక్ష ఫలితాలను ఈ నెల 20న శనివారం మధ్యాహ్నం 12 గంటల్లోగా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలని జాతీయ టెస్టింగ్ ఏజెన్సీకి ఆదేశాలు ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇప్పటికే నీట్ ఫలితాల ప్రకటన కాగా అందులో అభ్యంతరాలతో తిరిగి వీటిని విడుదల చేస్తున్నారు. గురువారం సుప్రీంకోర్టులో నీట్ పిటిషన్ల విచారణ సందర్భంగా, పిటిషనర్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది నరేంద్ర హుడా పారదర్శకతను తీసుకురావడానికి నీట్ పరీక్ష రాసిన విద్యార్థులందరి ఫలితాలను ప్రకటించాలని కోరారు. గతంలో మొత్తం విద్యార్థుల ఫలితాలను వెల్లడించలేదని, అది విద్యార్థుల ఆస్తిని సొలిసిటర్ జనరల్ వాదించారు. దీనిపై స్పందించిన సీజేఐ చంద్రచూడ్ కేంద్రాల వారీగా సీక్వెన్స్‌లో డమ్మీ రోల్ నంబర్లు ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం నీట్-యూజీ 2024 పరీక్షలో విద్యార్థులు సాధించిన మార్కులను ప్రచురించాలని ఎన్‌టిఎకు ఆదేశాలు ఇచ్చింది. అదే సమయంలో విద్యార్థుల గుర్తింపును బహిర్గతం చేయకూడదని షరతు పెట్టింది.

## లా అండ్ ఆర్డర్‌పై అసెంబ్లీలోనే శ్వేతపత్రం

అంశాలను కూడా ప్రజల ముందుకు తీసుకురానున్నారు. ఇవన్నీ అత్యంత సున్నితమైన విషయాలు కావడంతో నేరుగా అసెంబ్లీ ద్వారా ప్రజల ముందుకు తీసుకు వెళ్తే బాగుటుందని అనుకున్నారు. ఏపీలో ఏం జరుగుతున్నా అది టీడీపీ నేతలే చేస్తున్నట్లుగా రాజకీయం చేస్తున్న వైసీపీ వాదనకు అసెంబ్లీ వేదికగానే కౌంటర్ ఇవ్వాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఐదేళ్ల కాలంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు వేల మంది అక్రమ కేసులకు గురయ్యారని టీడీపీ ఆరోపిస్తూ ఉంటారు. వ్యవస్థల్ని మేనేజ్ చేసి చిన్న ఆధారం లేకపోయినా చంద్రబాబును జైల్లో పెట్టారని అంటూ ఉంటారు. అలాంటి తప్పుడు కేసులు సహా మొత్తం వివరాలు అసెంబ్లీలో ప్రకటించేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇరవై రెండు నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో జగన్ కూడా పాల్గొనే అవకాశం ఉంది.

# 23 నుంచి తెలంగాణ అసెంబ్లీ

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అసెంబ్లీ సమావేశం కావడం ఇది మూడోసారి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఆర్థిక శాఖను పర్యవేక్షిస్తోన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ నెల 24వ తేదీన సభలో బడ్జెట్‌ను ప్రవేశపెడతారు.

అలాగే- ధరణి పోర్టల్‌కు సంబంధించిన వివాదాస్పద భూ సమస్యలను పరిష్కరించడంలో భాగంగా కొన్ని కీలక కీలక బిల్లులను సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయడానికి అవసరమైన కేటాయింపులు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించడం ఖాయంగా కనిపిస్తోంది. గతంలో ఈ హామీల అమలుకు రూ.53,916 కోట్ల రూపాయలను కేటాయించింది.

పూర్తి బడ్జెట్‌లో ఈ మొత్తాన్ని 75,000 కోట్ల రూపాయలకు పెంచవచ్చని తెలుస్తోంది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లోఉచిత ప్రయాణం, ప్రతి నెలా 2,500 రూపాయల ఆర్థిక సహాయం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు, రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు చేయూత, వరి పంటకు సంవత్సరానికి 500 రూపాయల బోనస్ చెల్లింపు, గృహజ్యోతి కింద ఇంటింటికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి హామీలకు భారీగా నిధులను కేటాయిస్తారని చెబుతున్నారు. అదే సమయంలో రాజకీయంగా కూడా ఈ అసెంబ్లీ సమావేశాలు అత్యంత కీలకమైనవి. ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితికి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి చేరిన తరువాత ఆరంభమౌతోన్న బడ్జెట్ సమావేశాలు కావడం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. అసెంబ్లీలో బీఆర్ఎస్ 39 సీట్లు కాగా సాంకేతికంగా అది 29కి తగ్గింది.

# రేవంత్.. పారిపోయే చరిత్ర నీది

పారిపోయింది తమరు. రేవంత్ రెడ్డి, నిరంతరంగా పారిపోయిన చరిత్ర నీది, అనునిత్యం ప్రజల పక్షాన నిలిచిన చరిత్ర నాది' అంటూ హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. 'పదవుల కోసం మీరు పెదవులు మూసుకొని కూర్చుంటే, మంత్రి, ఎమ్మెల్యే పదవులను సైతం తృణ ప్రాయంగా భావించి రాజీనామా చేసిన చరిత్ర నాది. నాకు పదవులు కొత్త కాదు, రాజీనామాలు కొత్త కాదు. ప్రజలకు, రైతులకు, పేదలకు, అణగారిన వర్గాలకు నా వల్ల మంచి జరుగుతుంది అంటే నేను ఎన్నిసార్లు పదవులకు రాజీనామా చేయడానికైనా వెనుకాడను' అని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. అంతేగాక, 'మరోసారి చెబుతున్నా ఆగస్టు 15 వరకు రాష్ట్రంలోని రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు (అందులోని 13హామీలు) సంపూర్ణంగా అమలు చేసి చూపించు. నేను రాజీనామాకు సిద్ధం. చేయని పక్షంలో నువ్వు సిద్ధమా.?' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్ విసిరారు.

## ఏం సాధించారని కాంగ్రెస్ సంబరాలు జరుపుకుంటోంది.?

అన్నదాతలను గోస పెట్టినందుకు సంబరాలు చేసుకుంటున్నారా? అని నిలదీశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఈ రుణమాఫీ డ్రామా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పేరుతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రబీ, ఖరీఫ్ సీజన్‌లో రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. రైతు భరోసా సదస్సుల పేరుతో జాప్యం చేస్తూ రైతులను అరిగోస పెడతారా? అన్నారు.

## ఈ నిధులను రుణమాఫీకే వినియోగించాలి

చేస్తామన్నారు. ఆ తర్వాత రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. రూ.2 లక్షలకు పైగా రుణం ఉన్న రైతులతో బ్యాంకర్లు మాట్లాడి మిగతా సొమ్మును రికవరీ చేసుకోవాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే రూ.2 లక్షలతో కలిపి మొత్తంగా ఏ రైతూ బ్యాంకులకు అప్పు ఉండకూడదన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి, తాను రైతు రుణమాఫీ గ్యారెంటీ కార్డుపై సంతకం చేసి ప్రచారంలోకి వెళ్లామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తు.చ తప్పకుండా రైతు రుణమాఫీని అమలు చేసి చూపిస్తున్నామన్నారు. దేశ బ్యాంకింగ్ రంగంలో ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి రికవరీ కావడం ఓ చరిత్ర అన్నారు. కార్పోరేట్ బ్యాంకింగ్ చరిత్రలోనూ ఇంతలా ఒకేసారి జరగలేదన్నారు.

# ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది

నెలన్నర రోజులు మాత్రమే అయిందని గుర్తుచేశారు. ఈలోపే రాష్ట్రాన్ని హత్యలు, అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్ గా మార్చేశారంటూ టీడీపీ సర్కారుపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అన్నది ఎక్కడా కనిపించడంలేదని, ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ కరవైందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీని అణగదొక్కడమే లక్ష్యంగా ఈ దారుణాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాజకీయ కక్షతో దాడులకు తెగబడుతున్నారని జగన్ విమర్శించారు. వినుకొండలో బుధవారం రాత్రి జరిగిన హత్య రాజకీయ కక్ష సాధింపునకు పరాకాష్ఠ అని చెప్పారు. ఈ దారుణం ప్రభుత్వానికి సిగ్గుచేటని మండిపడ్డారు. ముఖ్యమంత్రి సహా బాధ్యతతో వ్యవహరించాల్సిన వ్యక్తులు రాజకీయ దురుద్దేశాలతో ఇలాంటి దారుణాలను ప్రోత్సహిస్తున్నారని జగన్ ఆరోపించారు. ఎవరి స్థాయిలో వాళ్లు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, పోలీసు సహా యంత్రాంగాలన్నింటినీ నిర్వీర్యం చేశారని అన్నారు. దీంతో నేరగాళ్లు, హంతకులు చెలరేగిపోతున్నారని విమర్శించారు. అధికారం శాశ్వతం కాదని గుర్తెరిగి హింసాత్మక విధానాలు వీడాలని చంద్రబాబును జగన్ గట్టిగా హెచ్చరించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలతో ప్రత్యేక విచారణ జరిపించాలని జగన్ డిమాండ్ చేశారు. ఏపీలో దిగజారిన శాంతిభద్రతల పరిస్థితులపై దృష్టిపెట్టాలని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా లకు విజ్ఞప్తి చేసినట్లు ట్వీట్ లో తెలిపారు. బాధితులకు పార్టీ తరపున అండగా నిలబడతామని, అన్ని రకాలుగా ఆదుకుంటామని పార్టీ కార్యకర్తలకు జగన్ హామీ ఇచ్చారు.

# అత్యంత భారీ వర్ష సూచన

ఖమ్మం, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లోని పలు చోట్ల ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి.

### పెద్దవాగు వరదలో చిక్కుకున్న 30 మంది

భద్రాచలం వద్ద గోదావరి వరద ప్రవాహం పెరిగింది. గోదావరి మట్టం 14 అడుగుల నుంచి 20 అడుగులకు పెరిగింది. ఖమ్మంలో పెద్దవాగు ప్రాజెక్టు గేట్లు తెరవడంతో దిగువన వరద ప్రవాహంలో 30 మంది చిక్కుకుపోయారు. వారిని కాపాడేందుకు రెస్క్యూ టీమ్ ప్రయత్నిస్తోంది. హెలికాప్టర్‌ను రంగంలోకి దింపారు. వారందరినీ హెలికాప్టర్ ద్వారా లిఫ్ట్ చేసి అశ్వరావుపేట అగ్రికల్చర్ యూనివర్సిటీలో దింపనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ రెండు జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ హెచ్చరికలు జారీ చేశారు. ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. గురువారం రాత్రి నుంచి ఈ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. కుమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, వరంగల్, భూపాలపల్లి, మహబూబాబాద్, హన్మకొండ, జనగాం, నల్గొండ, సిద్ధిపేట, యాద్రాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ 4 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఆసిఫాబాద్, మంచిర్యాల కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.

### భారీ వర్షాలకు కారణం ఇదే..

బంగాళాఖాతంలో దక్షిణ భాగంలో అల్పపీడనం ఏర్పడింది. దానికి అనుబంధంగా మరో అల్పపీడనం ఏర్పడింది. వీటి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆవర్తనం ప్రస్తుతం కోట, గుణ, కళింగపట్నం మీదుగా వెళ్తోందని, మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ. ఎత్తులో కొనసాగుతోందని తెలిపారు.

# యూపీలో పట్టాలు తప్పిన చండీగఢ్-డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ రైలు

పికురా అనే ప్రాంతంలో చండీగఢ్ నుంచి దిబ్రూగఢ్‌కు వెళ్తున్న చండీగఢ్ - దిబ్రూగడ్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. రైలు ప్రమాదం జరిగిన తర్వాత కొందరు ప్రయాణికులు బయటికి వచ్చి పట్టాల పక్కన నిలబడ్డారు. మరికొందరు గాయపడిన ప్రయాణికులను బయటికి తీసుకువచ్చారు. రైలు బోల్తా పడిన సమాచారాన్ని రైల్వే అధికారులకు స్థానికులు అందించడంతో హుటాహుటిన రెస్క్యూ సిబ్బందిని అక్కడికి పంపించి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన ప్రయాణికులను దగ్గర్లోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు ఘటనాస్థలంలో సహాయక చర్యలు చేపడుతున్నారు. స్థానిక పోలీసులు, అధికారులు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 15 అంబులెన్స్‌లు, మెడికల్ బృందాన్ని సిద్ధంగా ఉంచారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. చండీగఢ్ - దిబ్రూగడ్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాద ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. గాయపడినవారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఇదే ఘటనపై స్పందించిన అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ప్రమాద విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో చర్చించి పరిస్థితిని సీఎం సమీక్షిస్తున్నట్లు అస్సాం ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది.

# రుణమాఫీ పేరుతో రేవంత్ రెడ్డి మోసం

సర్కార్ మోసం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఆసక్తికర పోస్ట్ పెట్టారు. రైతు రుణమాఫీ అని రేవంత్ రెడ్డి సర్కార్ అన్నదాతలను మోసం చేస్తోందని కేటీఆర్ తెలిపారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధుల్లో నుంచే 7000 కోట్లను రుణమాఫీకి మళ్లించారని ఆరోపించారు. హక్కుగా రావాల్సిన రైతుబంధు డబ్బు నుంచి కొంతమొత్తం విదిల్చి రుణమాఫీ చేస్తున్నామంటూ పోజులు కొడుతున్నారంటూ కేటీఆర్ పేర్కొన్నారు. 40 లక్షలకు పైగా రైతులు లక్ష రూపాయల వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేస్తారంటూ కేటీఆర్ నిలదీశారు. 2014, 2018లో కేసీఆర్ సర్కార్ చేసిన రుణమాఫీతో పోలిస్తే రేవంత్ రెడ్డి సర్కారులో కేవలం పావు వంతు రైతులకే అర్హతనా అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. 2014లోనే కేసీఆర్ సర్కార్ లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి 16 వేల 144 కోట్లు వెచ్చించి సుమారు 35 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూర్చిందని పేర్కొన్నారు. ఇక 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి 19 వేల198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్దిదారుల సంఖ్య సుమారు 37 లక్షలు అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ మానిఫెస్టోలో హామీ ఇచ్చినట్టుగా 2 లక్షల వరకు ఉన్న పంట రుణాలన్ని వెంటనే మాఫీ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అర్హులైన రైతులందరికీ రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు కేటీఆర్.

## ఆగస్టు 1నుండి అభినయ బహుభాషా నాటకోత్సవం

హైదరాబాద్ లోని తెలంగాణ ఎలక్షన్ కమిషన్ కార్యాలయంలో కమిషనర్ సి.పార్థసారథి గారు అభినయ నేషనల్ థియేటర్ ఫెస్టివల్-2024పోస్టర్ ని విడుదల చేశారు. తెలంగాణ సాంస్కృతిక భాషా సాంస్కృతిక శాఖ,అభినయ థియేటర్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న అభినయ నేషనల్ థియేటర్ ఫెస్టివల్- 2024 లో తెలుగు,కన్నడ,నాగ, మణిపురి,మరాఠీ నాటక ప్రదర్శనలు ఉంటాయని, మొత్తం ఆరు నాటకాలతో పాటు ప్రతిరోజూ ప్రారంభ కార్యక్రమంగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఉంటాయని, ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న 18వ జాతీయ బహుభాషా నాటకోత్సవమని, ఆగస్టు1వ తేదీ నుండి 3వ తేదీ వరకు హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రతిరోజూ సాయంత్రం 5.30నిమిషాలకు ప్రారంభమవుతాయని,ఇది అభినయ 70వ నాటకోత్సవమని అభినయ థియేటర్ ట్రస్ట్ ప్రధాన సలహాదారులు సి.పార్థసారథి గారు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో అభినయ థియేటర్ ట్రస్ట్ అధ్యక్షులు శ్రీనివాస్, ట్రస్టీ క్రోసూరి సుబ్బారావు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో కన్న కూతురిపై కీచక తండ్రి లైంగిక దాడి

**మేడిపల్లి :** : కన్న కూతురిపై లైంగికదాడికి పాల్పడిన కీచకుడిని పోలీసులు అరెస్టు చేసిన సంఘటన రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడ్చల్ జిల్లా మేడిపల్లి పిఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడిపల్లిలోని సాయి నగర్ లో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి తన కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. హస్టల్ లో ఉండి చదువుకుంటున్న తన మైనర్ కూతురును ఇంటికి తీసుకొచ్చి ఇంట్లో తల్లి లేని సమయంలో బాలికపై బలాత్కారం చేశాడు. అనంతరం జరిగిన విషయం పక్కింటి మహిళకు తెలియడంతో పోలీసులకు సమాచారం ఇచ్చింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు జరిపి నిందితుడిని అదుపులోకి తీసుకుని పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ రోజు మెజిస్ట్రేట్ ముందు హజరుపరిచి రిమాండ్ కు తరలిస్తామని పోలీసులు తెలిపారు.

# కాకినాడలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం

**కాకినాడ** జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా గురువారం ఉదయం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద సభ్యత్వ నమోదును ప్రారంభించారు. వాయిస్: కాకినాడ రూరల్ నియోజకవర్గం జనసేనకు మంచి పట్టు ఉన్న నియోజకవర్గం .దీంతోనే పవన్ కళ్యాణ్ కంటే భారీ మెజార్టీతో నానాజీ ఇక్కడ నుంచి గెలిచారు. సభ్యత్వ నమోదులో కూడా నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుపుతామని ఎమ్మెల్యే నానాజీ వెల్లడించారు .పాత సభ్యత్వాలు రెన్యువల్ చేయించడంతోపాటు కొత్త సభ్యత్వాలు కూడా నమోదు చేయిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ సభ్యత్వం తీసుకోవడం ద్వారా జీవితానికి భద్రత ఏర్పడుతుందని వెల్లడించారు .పవన్ కళ్యాణ్ తన సొంత నిధులు వెచ్చించి ఇలా సభ్యత్వం తీసుకున్న వారి కోసం ఇన్సూరెన్స్ చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు

# రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై దాడి అత్యంత హేయం

**- తీవ్రంగా ఖండించిన తిరుపతి ఎంపీ గురుమూర్తి**

**తిరుపతి** తెలుగుదేశం నేతల దాడిలో గాయపడిన వారిని పరామర్శించేందుకు పుంగనూరులోని మాజీ ఎంపీ రెడ్డెప్ప నివాసానికి వెళ్లిన మిదున్ రెడ్డిపై దాడి చేయడం అత్యంత హేయమైన చర్యగా తిరుపతి ఎంపీ గురుమూర్తి అభివర్ణించారు. ఎంపీ మిదున్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య బద్దంగ ఎన్నికైన ఒక పార్లమెంటు సభ్యునికే రక్షణ కల్పించలేని ఈ ప్రభుత్వం సామాన్య కార్యకర్తలకి ఏవిధమైన రక్షణ కల్పిస్తుందన్నారు. ఒక ఎంపీపై రాళ్ల దాడి చేస్తుంటే రక్షణ కల్పించాల్సిన పోలీసులే చోద్యం చూస్తుంటే ఏవిధమైన ఆటవిక పాలన కొనసాగుతుందో అర్థం చేసుకోవాలన్నారు. గతంలో ఎన్నడూ లేనటువంటి సంస్కృతిని నేటి పాలనలో చూస్తున్నామని అధికారం శాశ్వతం కాదు అనేది గుర్తుంచుకొంటే బాగుంటుందని ఆయన అన్నారు. నేడు మీ వెనుక ఉండి దాడులకు ప్రోత్సహించే నాయకులూ నాడు ఎవరూ ఉండరు అనేది ఆలోచించించాలని అన్నారు.

## అధికారులు జాగ్రత్తగా పని చేయాలి

**నందిగామ** బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ లో నందిగామ నియోజకవర్గ అధికారిక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విజయవాడ ఎంపీ కేసినేని శివనాద్ (చిన్ని), ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సమస్యలపై ఒకసారి మీ అందరితో మాట్లాడి తెలుసుకుని మీ అందరితో సమావేశమవ్వడమే ముఖ్య ఉద్దేశం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీ అందరికీ తెలుసు అయినా కూడా ఉన్న కొద్ది వనరులతో ఏ విధంగా పనిచేసుకోవాలి అన్నదానిపై చర్చించుకోవాలి. అందరూ సమిష్టి కృషితో పని చేస్తూ జిల్లాను ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దుకుందామని అన్నారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ భారీ మెజారిటీతో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేద్దాం . తప్పకుండా మీ అందరూ కూడా ఏదైతే ప్రజలు నమ్మకంతో మంచి ఆశతో ఈ అధికారాన్ని ఇచ్చారో ఆ నమ్మకాన్ని మీరు మేము వమ్ము చేయకూడదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను అవగతం చేసుకొని ఏ విధంగా ముందుకు వెళ్లాడానికి సమయం పడుతుంది. ఈలోగా మౌలిక వసతులను చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. గత వైసీపీ ప్రభుత్వంలో ఉన్న ధోరణి వీడి అధికారులు జాగ్రత్తగా పనిచేయాలి. సీఎం చంద్రబాబు నాయుడు పాలన ఎలా ఉంటుందో అందరికీ తెలుసు జాగ్రత్తగా పనిచేయండని అన్నారు.

## ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు చట్టాన్ని ఉల్లంఘించవద్దు

**- సంయమనం పాటించాలి**

**- హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత**

**అమరావతి** రాష్ట్రంలో శాంతి భద్రతలకు (లా అండ్ ఆర్డర్) ఆటంకం కలిగించేందుకు అరాచక శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని, అలాంటి వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి అన్నారని మంత్రి అనిత తెలిపారు. క్రిమినల్స్ ను దండించే విషయంలో పార్టీలు, కులాలను పరిగణన లోకి తీసుకునే ప్రసక్తే లేదని, శాంతి భద్రతల (లా అండ్ ఆర్డర్) పరిరక్షణ కోసం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సామాన్య ప్రజల జీవనానికి ఎటువంటి ఆటంకం కలగకుండా పోలీసులు రక్షణ కల్పించాలని, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నామని, ఎక్కువగా దగ్గరి బంధువుల ద్వారానే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. మహిళా, శిశు సంక్షేమ, విద్యా, పోలీసు శాఖల సమన్వయంతో స్పెషల్ డ్రైవ్ కు కమిటీని నియమించి, విద్యార్థినులతో పాటు తల్లిదండ్రులకు కూడా అత్యాచారా లకు ఆస్కారం ఉన్న కారణాలపై అవగాహన సదస్సులు నిర్వహించ నున్నట్లు మంత్రి అనిత తెలిపారు.

# లారీ డ్రైవర్‌ను దుర్భాషలాడిన జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ఐ పై బదిలీ వేటు

**హైదరాబాద్ :** లారీ డ్రైవర్‌ను దుర్భాషలాడిన జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ఐ యాదగిరిపై బదిలీ వేటు పడింది. ఎస్ఐ యాదగిరిపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఎస్ఐ యాదగిరిని జీడిమెట్ల నుంచి బదిలీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు నిరంతరం సేవ చేయడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పోలీసుల వ్యవహారశైలిపై డీజీపీని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఖఫీ) ఎక్స్ వేదికగా ప్రశ్నించిన విషయం తెలిసిందే. వినరాని భాషలో సాధారణ పౌరుడిని పోలీస్ సిబ్బంది దుర్భాషలాడటంపై కేటీఆర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు గండి మైసమ్మ ఆలయం సమీపంలో ట్రాఫిక్ పోలీసులు ఓ వాహనదారుడిపై చేయిచేసుకుని, దుర్భాషలాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందిస్తూ.. ఇది పోలీస్ శాఖకు, డీజీపీకి అంగీకారయోగ్యమైన భాషనా అని ప్రశ్నించారు. పోలీసులు, ప్రభుత్వ అధికారులకు ప్రజలే జీతాలు చెల్లిస్తున్నారని గుర్తుంచుకోవాలని సూచించారు. ఈమధ్యకాలంలో ప్రజలతో పోలీసులు ప్రవర్తిస్తున్న తీరు అనేకసార్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పదుల సంఖ్యలో సోషల్ మీడియాలో వీడియోలు వస్తున్నా పోలీసులు స్పందించడం లేదని చెప్పారు. ప్రజలతో వ్యవహరించే విషయంలో పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక కేటీఆర్ ట్వీట్‌పై తెలంగాణ పోలీసులు స్పందించారు. ఎస్ఐ యాదగిరిపై బదిలీ వేటు వేసినట్లు, ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# ఈ నెల 23 నుంచి శాసనసభ, 24 నుంచి శాసనమండలి సమావేశాలు

**25 లేదా 26వ తేదీల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం**

**హైదరాబాద్** శాసనసభ, మండలి సమావేశాలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 23 నుంచి శాసనసభ, 24 నుంచి శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 23న ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రారంభం కానుంది. శాసనసభ సమావేశాల నేపథ్యంలో జులై 25 లేదా 26వ తేదీల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది కాంగ్రెస్ ప్రభుత్వం.పది రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పది రోజుల్లో రైతు భరోసా, కొత్త ఆర్ఓఆర్ చట్టం, తెలంగాణ లోగో మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుతో పాటు పలు బిల్లులపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో వరుసగా చర్చలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏయే శాఖలకు కేటాయింపులు ఎలా జరపాలనే అంశంపై సుదీర్ఘ కసరత్తు చేస్తున్నారు అధికారులు.

## శిల్పా వెంచర్స్ నిర్వాహకులపై చర్యలు

**ఆళ్ళగడ్డ** ఆళ్ళగడ్డ లోని పురపాలక సంఘ భవనంలో మున్సిపల్ ఛైర్మన్ డా. రామ లింగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ హాజరయ్యారు. ఎమ్మెల్యే అఖిల ప్రియ అధికారులు , కౌన్సిలర్లతో కలిసి ఆళ్ళగడ్డ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన , నిలిచిన అభివృద్ధి , కాలనిలలో రోడ్లు , డ్రైనేజీ , స్ట్రీట్ లైట్లు , పారిశుధ్యం తదితర అంశాలపై చర్చించారు. నిలిచిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆళ్ళగడ్డ పట్టణంలో ఇప్పటికీ ఉన్న అన్నా క్యాంటీన్ ను త్వరలో పునరుద్ధరణ చేస్తామని అలాగే మరొక అన్నా క్యాంటిన్ ను ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఆక్రమణకు గురైన కెనాల్ కాలువ ను పరిశీలించడం జరిగిందని ఎమ్మెల్యే అఖిల ప్రియ అన్నారు. ప్రభుత్వంచే ఎటువంటి అనుమతులు లేకుండా కాలువను ఆక్రమించిన శిల్పా వెంచర్ నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అఖిల ప్రియ అన్నారు.

# తండ్రైన మీర్జాపూర్ నటుడు..

## పండంటి బిడ్డకు జన్మనిచ్చిన రిచా చద్దా.!



మీర్జాపూర్ ఫేమ్, బాలీవుడ్ నటుడు అలీ ఫజల్ తండ్రి అయ్యాడు. ఆయన సతీమణి బాలీవుడ్ నటి రిచా చద్దా పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని అలీ ఫజల్ - రిచా దంపతులు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. బాలీవుడ్‌లో వచ్చిన ఫక్రే సినిమాలో కలిసి నటించారు రిచా చద్దా, అలీ ఫజల్. ఈ సినిమా అనంతరం వీరి స్నేహం ప్రేమగా మారింది. దాదాపు 9 ఏళ్లపాటు డేటింగ్‌లో ఉన్న వీరిద్దరు 2021లో రిజిస్టార్ మ్యారేజ్ చేసుకున్నారు. అయితే వీరిద్దరూ పెళ్లి చేసుకున్నట్లు ఎక్కడ అనౌన్స్ చేయలేదు. ఇక కోవిడ్ అనంతరం 2023లో తాము రిలేషన్‌లో ఉన్నామని అధికారికంగా ప్రకటించి మరోసారి గ్రాండ్‌గా పెళ్లి చేసుకున్నారు. పెళ్లి అనంతరం ఈ ఏడాది ఫిబ్రవరిలో తాను ప్రెగ్నంట్ అని వెల్లడించిన రిచా తాజాగా జూలై 16న కుమార్తె జన్మించినట్లు వెల్లడించింది. ఇక రిచా రీసెంట్‌గా హీరామండి ది డైమండ్ బజార్ అనే వెబ్ సిరీస్‌తో హిట్ అందుకోగా.. అలీ ఫజల్ మీర్జాపూర్ సీజన్3 తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు.

# 'మురారి' రీ రిలీజ్.. ఘట్టమనేని వారి వివాహ ఆహ్వానం.. అందరూ ఆహ్వానితులే






సూపర్ స్టార్ మహేశ్ బాబు కెరీర్‌లో గుర్తుండిపోయే బ్లాక్ బస్టర్ చిత్రాలలో ఒకటి మురారి(%వీబతీఖతీఱ%). టాలీవుడ్ క్లాసికల్ దర్శకుడు కృష్ణవంశీ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో మహేశ్, సోనాలి బింద్రే హీరో హీరోయిన్‌లుగా నటించారు. 2001లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా టాలీవుడ్ నుంచి వచ్చిన ఆల్ టైం క్లాసిక్‌లలో ఒకటిగా నిలిచింది. అయితే ఆగష్టు 09న సూపర్ స్టార్ మహేశ్ బాబు పుట్టినరోజు. ఈ సందర్భంగా బర్త్‌డే నాడు రాజమౌళి సినిమాతో పాటు మహేశ్ మూవీలపై అప్‌డేట్‌లు రానున్నాయి. అయితే మహేశ్ పుట్టినరోజు సందర్భంగా సూపర్ సర్‌ప్రైజ్ రాబోతుంది. ఈ మధ్య టాలీవుడ్ స్టార్ హీరోల బర్త్ డే సందర్భంగా వారి సినిమాలను రీ రిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే. పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్, ఎన్టీఆర్‌ల బర్త్‌డే నాడు వారి సూపర్ హిట్ సినిమాలను రీ రిలీజ్ చేసి ఫ్యాన్స్ సంబరాలు చేస్తున్నారు. అయితే మహేశ్ బాబు బర్త్ డే రోజు కూడా ఆ సర్‌ప్రైజ్ ఉండబోతుంది. ఇప్పటికే మహేశ్ పుట్టిన రోజు కానుకగా పోకిరి, ఒక్కడు సినిమాలను రీ రిలీజ్ చేయగా బాక్సాఫీస్ ముందు సత్తా చూపించాయి. ఇదిలావుంటే ప్రిన్స్ బర్త్ డే నాడు మురారి మూవీ రీ రిలీజ్ కాబోతుంది. ఈ నేపథ్యంలో పలువురు అభిమానులు రీరిలీజ్ ను సోషల్ మీడియాలో డిఫరెంట్‌గా ప్లాన్ చేస్తున్నారు. కొందరూ ఫ్యాన్స్ మహేశ్ మురారి పోస్టర్‌లు వదులుతుండగా.. మరి కొందరు ఏకంగా వెడ్డింగ్ కార్డులు విడుదల చేస్తున్నారు. ఇక ఈ వెడ్డింగ్ కార్డులలో ఘట్టమనేని వారసుడు సత్యనారాయణ(సత్తిపండు) కనిష్ఠ కుమారుడు, వరుడు : మురారిని, చంటి %-% అన్నపూర్ణమ్మ దంపతుల కనిష్ట పుత్రిక చిఎఎలాఎఎ సౌ. వసుంధరకు ఇచ్చి శ్రీ క్రోధినామ సంవత్సర శుక్ల పక్ష త్రయోధశి నాడు అనగా ఆగస్టు 9న పూర్వ ఆషాఢ లగ్నమందు వివాహం జరిపించుటకు అభిమానులు నిశ్చయించినారు. కావున తామెల్లరు కుటుంబ సమేతంగా బంధుమిత్రులతో కలిసి మీ అభిమాన థియేటర్లకు వచ్చి నూతన వధూవరులను పేపర్ ముక్కలతో దీవించమని కోరుతున్నాము అంటూ పత్రికను ముద్రించారు.

ఇంకా ఈ పోస్ట్‌కు దర్శకుడు కృష్ణవంశీని కూడా ట్యాగ్ చేసి.. సర్ వీలు అయితే చూడండి అంటూ కామెంట్లు పెడుతున్నారు. కాగా.. మురారికి సంబంధించిన వెడ్డింగ్ కార్డు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# నిప్పులాంటి నిరుద్యోగి..

## ధనుష్ ల్యాండ్ మార్క్ సినిమా వీఐపీకి పదేళ్లు..



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో తనకంటూ స్పెషల్ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకున్న తమిళ స్టార్ హీరోల్లో టాప్‌లో ఉంటాడు ధనుష్ పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న ఈ టాలెంటెడ్ యాక్టర్ కెరీర్‌లో సూపర్ హిట్స్ చాలానే ఉన్నాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. వీటిలో ఒక ల్యాండ్ మార్క్ సినిమా వీఐపీ తెలుగులో రఘువరన్ బీటెక్ టైటిల్‌తో విడుదల కానుంది. ధనుష్ 25వ సినిమాగా వచ్చిన ఈ ప్రాజెక్ట్ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపించింది. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ గురు (ధనుష్) ఉద్యోగం కోసం కంపెనీలకు ఇంటర్వ్యూకు వెళ్లగా.. అనుభవం లేదని తిరస్కరిస్తుంటారు. సొంత టాలెంట్‌తో ఎంతోమంది నిరుద్యోగులకు ఎలా ఆదర్శంగా నిలిచాడనే నేపథ్యంలో సాగే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఫ్యామిలీ సెంటిమెంట్స్‌తో సాగే ఈ సినిమాకు అన్ని వర్గాల ఇంప్రెషన్ కొట్టేసింది. ఈ చిత్రం నేటితో విజయవంతంగా పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ స్పెషల్ పోస్టర్ షేర్ చేసుకున్నాడు ధనుష్. ఈ సినిమాతో డీవోపీ వెల్‌రాజ్ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చాడు. ఎంట్రీతోనే బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు. వీఐపీ సినిమాకు అనిరుధ్ రవిచందర్ అందించిన పాటలు ఆల్‌టైమ్ సూపర్ హిట్స్‌గా నిలిచాయి.

# కల్కి 2898 ఏడీ లైన్‌లో మరో సినిమా.. అనసూయ అరిపై క్రేజీ న్యూస్..!



టాలీవుడ్‌లో భక్తి సినిమాలకు ఎలాంటి ఆదరణ ఉంటుందనేది ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. దేవుళ్ల మీద సినిమాలు వస్తున్నాయంటే ప్రత్యేకించి ఎదురుచూసే మూవీ లవర్స్ సంఖ్య భారీగానే ఉంటుంది. సినిమాల కథానుగుణంగా దేవుడిని ఏ రూపంలో చూపించినా ఆ సినిమాలు బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్నాయి. సోషియో ఫాంటసీ నేపథ్యంలో సాగే అఖండలో శివుడు, హనుమాన్‌లో హనుమంతుడు, కల్కి 2898 ఏడీలో కృష్ణుడిని చూపించిన తీరుకు జనాలు నీరాజనాలు పలుకడమే బాక్సాఫీస్ వద్ద రికార్డుల మోత మోగించాయి. ఈ సినిమాకు పార్టు 2లు కూడా రాబోతున్నాయంటే ఈ జోనర్ సినిమాలకు క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. కాంతార, కార్తికేయ 2, ఓ మై గాడ్ సినిమాలు కూడా మంచి ప్రేక్షకాదరణ పొందాయి. ఇక టాలెంటెడ్ నటి అనసూయ భరద్వాజ్ లీడ్ రోల్‌లో నటించిన సినిమా కూడా ఇదే లైన్‌లో రాబోతుందన్న వార్త ఇప్పుడు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. పేపర్‌బాయ్ ఫేం జయశంకర్ డైరెక్టర్ చేస్తున్న సినిమా కూడా సేమ్ థీమ్‌తో ఉండబోతుందట. తాజా టాక్ ప్రకారం కల్కి 2898 ఏడీలో హైలెట్‌గా నిలిచినట్టుగానే.. అరి టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రంలో కూడా కృష్ణుడిదే లీడ్ రోల్ అని జోరుగా టాక్ నడుస్తోంది. చాలా రోజుల క్రితమే ప్రకటించిన అరి చిత్రం మళ్లీ తాజా అప్‌డేట్‌తో నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఎవరూ టచ్ చేయని విధంగా అరిషడ్వర్గాలనే ఇతివృత్తం నేపథ్యంలో మూవీ సాగనుందని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ చిత్రంలో సాయికుమార్, శ్రీకాంత్ అయ్యంగార్, శుభలేఖ సుధాకర్, వైవా హర్ష ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# కంగువ సాంగ్ లోడింగ్ గురూ..

## స్టన్నింగ్‌గా సూర్య టేంలుక్



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి కంగువ సూర్య 42వ ప్రాజెక్ట్‌గా పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానిక శివ దర్శకత్వం వహిస్తున్నాడు. సూర్య బర్త్ డే సందర్భంగా కంగువ ఫస్ట్ సింగిల్‌ను లాంచ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారని నెట్టింట అప్‌డేట్ చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ఫస్ట్ సింగిల్ ఎలా ఉండబోతుందో తాజాగా విడుదల చేసిన సాంగ్ లుక్ చెప్పేస్తుంది. ఈ పాట 1000 మంది ఆర్టిస్టులతో భారీ స్థాయిలో ఉండబోతుందని కొరియోగ్రఫర్ చెప్పిన విషయం తెలిసిందే. తాజా లుక్‌తో అది నిజమేనని క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. మొత్తానికి సూర్య బర్త్ డే సాంగ్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని తెలిసిపోతుంది. ఈ లుక్ చూసిన అభిమానులు పాట కోసం వెయిటింగ్ ఇక్కడ అంటూ ఫుల్ ఖుషీ అవుతున్నారు. కంగువలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. బాబీ డియోల్ ఉధిరన్ పాత్రలో నటిస్తున్నాడు. కంగువ రెండు పార్టులుగా రాబోతుండగా.. కంగువ పార్టు 1 అక్టోబర్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే లాంచ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి.
కంగువను స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. 10 భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో పాపులర్ టాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేస్తోంది.

# ముందే వస్తోన్న పలాస హీరో రక్షిత్ శెట్టి.. ఆపరేషన్ రావణ్ కొత్త డేట్ ఇదే



బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు 'పలాస 1978' ఫేం రక్షిత్ ఈ చిత్రాల్లో ఒకటి ఆపరేషన్ రావణ్ ఇప్పటికే విడుదల చేసిన మూవీ లుక్‌తోపాటు ఆపరేషన్ రావణ్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది. మీ ఆలోచనలే మీ శత్రువులు.. అనే ట్యాగ్‌లైన్‌తో ఇంటెన్సివ్‌గా, సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ తో హింట్ ఇచ్చాడు డైరెక్టర్. వెంకట సత్య డైరెక్షన్‌లో హై ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీని ఆగస్టు 2న విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. అయితే ఎవరూ ఊహించని విధంగా ఈ చిత్రాన్ని ముందుగానే అంటే జులై 26న రిలీజ్ చేస్తున్నట్టు కొత్త అప్‌డేట్ అందించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ విడుదల చేసిన వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీలో మలయాళ భామ సంగీర్తన విపిన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పలాసలో కీలక పాత్రలో నటించిన సింగర్, యాక్టర్, మ్యూజిక్ డైరెక్టర్ రఘు కుంచె మరోసారి కీ రోల్ పోషిస్తున్నాడు.

## ది బర్త్ డే బాయ్ టీమ్‌కు

# షాకిచ్చిన విశ్వక్ సేన్!



నిజ జీవితంలో జరిగిన ఘటనల ఆధారంగా రూపొందిన చిత్రం ది బర్త్ డే బాయ్. ఈ చిత్రానకి విస్కీ దర్శకత్వం వహించాడు. బొమ్మాబొరుసా పతాకంపై ఐ.భరత్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రవికృష్ణ , సమీర్ మళ్లా, రాజీవ్ కనకాల ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా దర్శకుడు విస్కీ ఆయన జీవితంలో తొమ్మిది సంవత్సరాల క్రితం తన స్నేహితులకు జరిగిన ఓ సంఘటన ఆధారంగా కథ రాసుకోని ఈ సినిమాను తీయడం జరిగిందని అన్నారు. ఇటీవల రిలీజ్ చేసిన టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదొక కామెడీ డ్రామా.ఎమ్.స్ చదవడానికి విదేశాలకు వెళ్ళినపుడు అక్కడ తన స్నేహితులకు జరగిన ఓ ఇన్సిడెంట్ ఆధారంగా వాళ్ళు ఎదురుకున్న అనుభవాలు, పర్యవసానాలు చాలా ఆసక్తి కరంగా ఉంటాయని విస్కీ అన్నారు. ఈ నెల 19 న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతున్నది. ఇటీవలే ఈ చిత్రం ట్రైలర్ చాలా వినూత్నంగా ఘనంగా నిర్వహించారు. ఈ చిత్రం పబ్లిసిటీ చాలా డిఫెరెంట్ గా చేస్తున్నారు ఈ చిత్ర బృందం. అన్నీ డిఫరెంట్ కాన్సెప్ట్ తో ప్రమోషన్స్ జరుపుకుంటున్నారు. ది బర్త్ డే బాయ్ సినిమా దర్శకుడు ముసుగు ధరించి అన్నీ ప్రమోషన్స్ చేస్తున్నాడు. దీనికి కారణం తను సినిమా దర్శకుడు అవ్వడం వాళ్ళ ఇంట్లోవాళ్ళకి ఇష్టం లేకపోవడం. ఈ సినిమా సక్సెస్ అయితే తను ముసుగు తొలగిస్తానని ,తన అసలు పేరు కూడా దాచిపెట్టి విస్కీ అనే పేరు పెట్టుకున్నాడు. ఈ సినిమా విడుదల తరువాత తన అసలు పేరుతో ముసుగు తీసేస్తారట. ఈ చిత్రం ట్రైలర్ రిలీజ్ ఫంక్షన్ కి గెస్ట్ ఎవరాని చూస్తే ఆ చిత్రంలో నటించిన నటులే పెద్ద హీరోలా మాస్క్ లు ధరించి వాళ్ళ లాగే ఇమిటేట్ చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ ఫంక్షన్ జరిగే సమయంలో ఇంకో సినిమా ఫంక్షన్ కి ప్రసాద్ ల్యాబ్‌కి గెస్ట్ లా వచ్చి వెళుతున్న విశ్వక్ సేన్ ది బర్త్ డే బాయ్ కాన్సెప్ట్ నచ్చి అక్కడే వున్న ఆ సినిమా దర్శకుడు, నిర్మాతతో మాట్లాడి ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేశాడు. ఈ చిత్ర యూనిట్ కు విశ్వక్ సేన్ ఆల్ ద బెస్ట్ చెప్పాడు. ఈ విధంగా ది బర్త్ డే బాయ్ చిత్రం టీమ్ కు విశ్వక్ సేన్ షాకిచ్చాడు.

# రుణమాఫీతో గోల్ కొడుతున్న రేవంత్ రెడ్డి

## - లోపాలన్నీ వెనక్కి వెళ్లిపోతాయా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని ఈ విషయంలో రేవంత్ రెడ్డి ఇబ్బంది పడతారని విపక్ష పార్టీలు గట్టిగా నమ్ముతున్నాయి. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ హయాంలో రూ.లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్ రెడ్డి వల్ల అవుతుందా అన్న ప్రశ్నలు ఎక్కువగా వినిపించాయి. కానీ రేవంత్ రెడ్డి మాత్రం రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని పార్లమెంట్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఆ మేరకు అమలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. నిధులు లభ్యం కావడంతో ముందుగానే లక్ష రుణమాఫీ చేసేస్తున్నారు. గురువారం సాయంత్రం రైతుల ఖాతాల్లో రూ. లక్ష వరకూ జమ అవుతాయి.

### - పెరగనున్న రేవంత్ ఇమేజ్

గురువారం ఏడు వేల కోట్ల రూపాయలను రేవంత్ రెడ్డి రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. నెలాఖరున లక్షన్నర లోపు వచ్చే ఆగస్టు పదిహేను లోపు రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేస్తారు. నిధుల సమీకరణపై స్పష్టమైన లక్ష్యంతో ఉండటంతో పూర్తి చేయడం పెద్ద కష్టం కాదని బావిస్తున్నారు. రెండు లక్షలు అంటే చిన్న మొత్తం కాదు. రైతు కుటుంబాలకు ఎన్నో సమస్యల పరిష్కారం చేస్తాయి. అందుకే రేవంత్ రెడ్డి ఇమేజ్ అమాంతం పెరగడం ఖాయమని అనుకోవచ్చు. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకున్నప్పటికీ ఆ కుటుంబాల ప్రాతిపదకిగా రేషన్ కార్డునే చూస్తున్నారు. ఈ కారణంగా ఒకే కుటుంబంలో ఇద్దరు లబ్దిదారులు అయ్యే అవకాశం ఉండదు. చిన్న చిన్న సమస్యలు ఉన్నప్పటికీ మెజార్టీ రైతుల్లో రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని అనుకోవచ్చు.

### - రాజకీయంగా పలు సమస్యలు ఎదుర్కొంటున్న రేవంత్ రెడ్డి

సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మూడు నెలల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో రేవంత్ ఏమీ చేయలేకపోయారు. మిగిలిన నాలుగు నెలల సమయంలో ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తున్నారు. కానీ ఆయన ఉద్యోగాల భర్తీ, పరీక్షల విషయంతో పాటు శాంతిభద్రతలు ఇతర విషయాల్లో విమర్శలు ఎదుర్కొంటున్నారు. పరీక్షలను వాయిదా వేయాలని పట్టుబడుతున్న విద్యార్థుల డిమాండ్ ను పట్టించుకోలేదు. వారి ఆందోళనలు తీవ్ర స్థాయికి చేరాయి. అలాగే మరికొన్ని హామీల అమలు విషయంలో ఆయనపై ఒత్తిడి పెరుగుతోంది. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఇస్తామన్న నగదు తో పాటు మరికొన్ని పథకాలు అమలు చేయాల్సి ఉంది. ప్రజల్లో క్రమంగా అసంతృప్తి పెరుగుతోందన్న అంచనాలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా గోల్ కొట్టారని అనుకోవచ్చు.

### - లబ్దిదారులను తగ్గించారని విపక్షాల ప్రచారం పనికొస్తుందా.?

రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు.



ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ అర్హులైన వారికి మిస్ కానివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీతో తెరపైకి వచ్చేస్తున్నారు. వచ్చే నెలన్నర పాటు ఆయన ఈ జాతర నిర్వహిస్తారు. మొత్తం సమస్యలన్నింటినీ పరిష్కరించేసుకుని పాజిటివ్ వైబ్స్ ను పెంచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నయి. అయితే ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాల్సి ఉంటుంది. లేకపోతే కొత్త సమస్యలు వచ్చి పడే అవకాశం ఉంది.

## తెలంగాణలో యూనిక్ ఐడీతో
# ఆరోగ్యశ్రీ కార్డులు



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** తెలంగాణలో యూనిక్ ఐడీతో ఆరోగ్యశ్రీ కార్డులు..తెలంగాణలో రాజీవ్ ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని యూనిక్ ఐడీతో ప్రభుత్వం కొత్త కార్డులు ఇవ్వనుంది. దీనినే హెల్త్ ప్రొఫైల్‌కు లింక్ చేసి, డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ తయారు చేయనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏటా ఆరోగ్యశ్రీకి రూ.1,100 కోట్లు ఖర్చవుతుండగా అదనంగా రూ.400 కోట్లు పెరగొచ్చని అంచనా. కాగా రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అందరికీ ఆరోగ్య శ్రీ వర్తిస్తుందని సీఎం రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే.

## అక్రమ కేసులపై
# న్యాయపోరాటం చేస్తాం

## - జర్నలిస్టులను వేధిస్తే సహించం.
## - గూడూరు జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ వెల్లడి..

- అక్రమ కేసులపై న్యాయపోరాటం చేస్తాం - జర్నలిస్టులను వేధిస్తే సహించం
- అన్నీ ప్రభుత్వశాఖల కు అండగా ఉంటాం - ప్రజలకు ప్రభుత్వానికి వారిది జర్నలిస్ట్
- సమాజం కోసం పోలీస్ వ్యవస్థతో పోటీపడి పనిచేసే వాళ్ళు జర్నలిస్ట్ లు
- సమాజంలో ఫోర్త్ పిల్లర్ జర్నలిజం - విలేకరుల పై తప్పుడు కేసులు పెట్టడం సరికాదు
- విలేకరుల పై షోషల్ మీడియా లో తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం
- అదే రీతిలో అధికారులు పై కూడ తప్పుడు ప్రచారం చేస్తే జర్నలిస్ట్ సంఘాలు మద్దత్తు ఉంటుంది
- త్వరలో జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో లీగల్ సెల్ ఏర్పాటు
- ప్రతీ మండలం లో జర్నలిస్ట్ సంఘాలు ఏర్పాటు
- త్వరలో గూడూరు లో వందలాది మంది జర్నలిస్ట్ లతో భారీ సమావేశం ఏర్పాటు
- అధికార ప్రభుత్వంకు అండగా ఉంటాం - గూడూరు ఎమ్మెల్యే చేసే కార్యక్రమాలకు జర్నలిస్ట్ సంఘాలు మద్దత్తు
- జర్నలిస్ట్ ల జోలికి వస్తే చూస్తూ ఊరుకోము - గూడూరు జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) విలేకరులపై నమోదైన అక్రమ కేసులపై న్యాయ పోరాటం చేస్తామని, జర్నలిస్టులను వేధిస్తే సహించేది లేదని జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ మీజూరు మల్లికార్జున రావు, కన్వీనర్ జీ. బాబూ మోహన్ దాస్ లు తెలిపారు. గురువారం గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం తాళమ్మ దేవస్థానం ఆవరణంలో జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ కు అనుబంధంగా జాయింట్ యాక్షన్ కమిటీని ఎన్నుకున్నారు. ఇటీవల కాలంలో గూడూరు ప్రింట్ మీడియా అసోసియేషన్ సభ్యులను లక్ష్యంగా చేసుకుని కొందరు తప్పుడు కేసులు పెట్టించడం, సోషల్ మీడియా ద్వారా వేధించడం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జేఏసీ ఛైర్మన్ మీజూరు మల్లి కార్జున్ రావు మాట్లాడుతూ గూడూరు ప్రింట్ మీడియా అసోసియేషన్ లోని జర్నలిస్టులపై కొందరు ముఠాగా ఏర్పడి అక్రమ కేసులు పెట్టించడం, వేధించడాన్ని తీవ్రంగా ఖండించారు. అటువంటి వ్యక్తులను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. వారి దుశ్చర్యలతో పోలీసులు పెట్టిన అక్రమ కేసులపై న్యాయపోరాటం సాగిస్తామన్నారు. అధికారులు జర్నలిస్టులపై తప్పుదారిపట్టించి అసత్య ఫిర్యాదులు చేసేవారి పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రింట్ మీడియా విలేకరులు ప్రజలకు ప్రభుత్వానికి నడుమ వారధులుగా ఉంటూ నిజాయితీగా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. జర్నలిస్టులపై కుట్రలు పన్నుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ కేసులు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ జీ. బాబుమోహన్ దాస్ మాట్లాడుతూ కొంతకాలంగా గూడూరు జర్నలిస్టులపై అసత్య ప్రచారాలు చేయడం నకిలీ విలేకరుల ముఠాకు పరిపాటిగా మారిందన్నారు. ప్రజా సంఘాల పేరుతో, జర్నలిజం ముసుగులో సీనియర్ జర్నలిస్టులను వేధించడం, కేసులు పెట్టించడాన్ని జాయింట్ యాక్షన్ కమిటీ తీవ్రంగా పరిగణనలోకి తీసుకుని స్పందిస్తుందన్నారు. సీనియర్ జర్నలిస్టులపై ఆగడాలను నియంత్రించడం కోసం న్యాయపోరాటమే లక్ష్యంగా జాయింట్ యాక్షన్ కమిటీ పనిచేస్తుందని తెలిపారు.

### -ప్రజలకు ప్రభుత్వానికి వారధి జర్నలిస్ట్

ప్రజలకు ప్రభుత్వానికి వారధి జర్నలిస్ట్ ఉంటాడు అనీ సమాజం లో నాలుగో పిల్లర్ గా జర్నలీజం ఉంటుందనీ గూడూరు జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ వెల్లడించింది. అన్నీ ప్రభుత్వ శాఖల అధికారులకు గూడూరు జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ అండగా ఉంటుందనీ తెలిపారు. పోలీసులుకు ధీటుగా సమాజం కోసం శ్రమించే వారు జర్నలిస్ట్ లు అని తెలిపారు. అధికారులు జర్నలిస్ట్ ల మధ్య మంచి సత్సంబంధాలు కలిగి ఉండాలని జాయింట్ యాక్షన్ కమిటీ పేర్కొంది. త్వరలోనే జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సీనియర్ అడ్వాకెట్స్ లతో లీగల్ సెల్ ఏర్పాటు, ప్రతీ మండలం లో జర్నలిస్ట్ యూనియన్ లు ఏర్పాటు అతి త్వరలో గూడూరు లో భారీ ఎత్తున వందలాది జర్నలిస్ట్ లతో సమావేశం ఉంటుందనీ కమిటీ వెల్లడించింది.

ఈ సమావేశంలో గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ జమాలుల్లా, ఉడతా శరత్ యాదవ్, గౌరవ సలహాదారులు మనోహర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బాలకృష్ణ గౌడ్, జాయింట్ సెక్రటరీ తిరుమలశెట్టి భవానీ, సహాయ కార్యదర్శి తులసీరాజు, కార్యవర్గ సభ్యులు ప్రసాద్, శశి, కిషోర్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

### -గూడూరు జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ కార్యవర్గం

గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అనుబంధంగా గూడూరు జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటైంది.
ఈ కమిటీ కన్వీనర్ గా జీ. బాబుమోహన్ దాస్, ఛైర్మన్ గా మీజూరు మల్లికార్జున రావు, సభ్యులుగా అనిల్ కుమార్ (నాని), నన్నూరు లక్ష్మణ్, డీ. కృపానిధిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## జర్నలిస్టుల భద్రతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
# ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి

## - అనంచిన్ని వెంకటేశ్వరావు



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం సోషల్ మీడియా కన్వీనర్ బాపట్ల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో రామంతపూర్ డివిజన్ ఆర్టీసీ కాలనీలో ఏర్పాటుచేసిన టీజేఎస్ఎస్ కార్యాలయాన్ని ముఖ్య అతిథులు విచ్చేసిన తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పరిశోధన పాత్రికేయులు అనంచిన్ని వెంకటేశ్వరావు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అనంచిన్ని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ప్రజాసమస్యలపై, అవినీతి , అక్రమాలు వెలికితీసి వార్తలు రాసే జర్నలిస్టులపై కేసులు పెడుతున్నారని, జర్నలిస్టులు ప్రభుత్వానికి తొత్తులుగా ఉంటే ప్రజా సమస్యలను ఎవరు తీరుస్తారని, ప్రశ్నించే గొంతుకలు రాజకీయ పార్టీ నాయకులకు తొత్తులుగా ఉంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. జర్నలిస్టుల భద్రతకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని జర్నలిస్టులపై ఎవరైనా దాడులు చేసినా, అనుచిత వ్యాఖ్యలు చేసినా చట్టపరంగా తీవ్రంగా శిక్షించాలని, ప్రభుత్వం జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ ని ప్రవేశపెట్టాలని, జర్నలిస్టులు ఐక్యంగా ఉంటే సాధించలేనిది ఏమీ లేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

ఈ కార్యక్రమానికి మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు ఎస్.జీవన్ కుమార్ ప్రజాకవి కాళోజీ రాసిన 'నా గొడవ' కవితలు పుస్తకాన్ని బాపట్ల కృష్ణమోహన్ కు బాపట్ల పుష్పలత (శ్రీనిధి మహిళా ఫౌండేషన్ ఫౌండర్) కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కీర్తి రాజ్,



తెలంగాణ హైకోర్ట్ సీనియర్ న్యాయవాదులు బి. శ్రీనివాస్ రెడ్డి, పులి దేవేందర్, ఆనంద్ కుమార్, మానవ హక్కుల వేదిక సభ్యులు బాలయ్య, 'ప్రజాసంకల్పం సభ్యులు పూంద్రు దామోదర్ రెడ్డి, మండల బిక్షపతి, బలగ జనార్ధన్, సురేష్ , మురళి స్థానికులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588